RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 సంచిక 25 ఎడిటర్: జేలిపోతుల సంపత్, కరీంనగర్ గురువారం 30-04-2026 పేజీలు: 8, వెల : 2.00

తెలంగాణ వాణి
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



2వ పేజీలో...

చారిత్రక చిత్రాలకు బదులు

## ట్రంప్ ఫొటో

### యూఎస్ పాస్‌పోర్టుల్లో కీలక మార్పు

- అమెరికా పాస్‌పోర్టులపై కనిపించనున్న ట్రంప్ ఫొటో, బంగారు సంతకం
- స్వాతంత్ర్య దినోత్సవ 250వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఎడిషన్
- అధికారంలో ఉన్న నేత ఫొటో పాస్‌పోర్టుపై ముద్రించడం అరుదైన ఘటన
- ఇప్పటికే పలు ప్రభుత్వ సంస్థలపై ట్రంప్ తనదైన ముద్ర వేసిన వైనం
- వాషింగ్టన్‌లో మాత్రమే పరిమిత సంఖ్యలో ఈ పాస్‌పోర్టుల జారీ

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరో అసాధారణ నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. ప్రభుత్వ సంస్థలపై తనదైన ముద్ర వేస్తున్న ఆయన, ఇప్పుడు అమెరికన్ పాస్‌పోర్టులపై కూడా తన ఫొటో, సంతకాన్ని ముద్రించనున్నారు. ఈ చర్యతో దశాబ్దాలుగా పాటిస్తున్న ఓ సంప్రదాయానికి తెరదించినట్టయింది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటనకు 250 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ ప్రత్యేక పాస్‌పోర్టులను విడుదల చేయనున్నట్టు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ మంగళవారం అధికారికంగా ధ్రువీకరించింది. ఫాక్స్ న్యూస్, ది బుల్వార్క్‌లో వచ్చిన కథనాల తర్వాత స్టేట్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రకటన చేసింది.





కాశీ విశ్వనాథుడిని

## దర్శించుకున్న ప్రధాని మోదీ

2వ పేజీలో...



2వ పేజీలో...

సీఎం రేవంత్‌తో కొత్త డిజిపి

## ఆనంద్ భేటీ

తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు
నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి
1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్

హైదరాబాద్,ఏప్రిల్ 29 : తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే మే 1న సీవీ ఆనంద్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారుల్లో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి.



2వ పేజీలో...

తెలంగాణ టెన్త్ ఫలితాలు

## విడుదల

మొత్తం 95.1 శాతం ఉత్తీర్ణత
96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు
ఫలితాల్లో ములుగు జిల్లా ఫస్ట్..హైదరాబాద్ లాస్ట్

హైదరాబాద్,: తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది.



2వ పేజీలో...

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరతపై..

## ప్రభుత్వం క్లారిటీ

- ధరల పెరుగుదల వదంతులతోనే రాష్ట్రంలో ఇంధన కొరత ఏర్పడిందన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అసాధారణ డిమాండ్ కారణంగా బంకుల్లో ఖాళీ అవుతున్న స్టాక్
- రైతులకు, లారీ యజమానులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యేక చర్యలు
- ఆందోళన వద్దు, నిల్వలు సరిపడా ఉన్నాయని ప్రజలకు ప్రభుత్వం భరోసా



అధికారం రావడం.. పోవడం

## రొటీన్ వ్యవహారం

హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్
కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు
రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 29 : అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు.



## ఆగస్టులోనే పరిషత్ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 29, : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని వేచి చూస్తున్న ఆశావహులకు మరో బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆలస్యమైన ఈ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. మరికొన్ని రోజులపాటు ఈ ఎన్నికల నిర్వహణసాధ్యమయ్యేలా లేవు. జనగణన, ఉద్యోగుల బదిలీలతో పాలనపరమైన నిర్ణయాల నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడం ఇప్పట్లో ఉండదని రాజకీయ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. దీంతో ప్రత్యేక అధికారులే పాలన సాగించనున్నారు.తెలంగాణలో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు కలుగుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు.. ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు..

2వ పేజీలో...



2వ పేజీలో...

ముందున్నది మండుటెండల

## కాలం

మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే

హైదరాబాద్, ఏప్రిల్29 : రాష్ట్రంలో భానుడు ప్రచండ భానుడిగా మారాడు. ఎండల ధాటికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. బయటకు వస్తే మాడి మసైపోతారా అన్నట్లుగా ఎండలు దంచి కొడుతున్నాయి. మేలో మరింత తీవ్రంగా ఎండలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. రోహిణి కార్తె రాకముందే నిప్పులు కురిపిస్తున్నాడు. అక్కడక్కడా జల్లులు కురుస్తున్నా రాష్ట్రంలో పలుచోట్ల చండప్రచండగా ఎండలు మండుతున్నాయి. దీంతో ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే జనం బెంబేలెత్తి పోతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన ఎండలు, వడగాలుల ధాటికి ప్రజలు అల్లాడిపోతున్నారు. దీంతో జనసంచారం లేక రహదారులన్నీ కర్ఫ్యూను తలపిస్తున్నది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత ప్రమాదస్థాయికి చేరినట్టు హెచ్చరించింది.

# చారిత్రక చిత్రాలకు బదులు ట్రంప్ ఫొటో..




ఈ కొత్త పాస్‌పోర్టు లోపలి పేజీల్లో రెండు చిత్రాలు ఉండనున్నాయి. ఒక చిత్రంలో అమెరికా స్వాతంత్ర్య ప్రకటన పత్రంపై ట్రంప్ అధికారిక ఫొటో, దాని కింద బంగారు రంగులో ఆయన సంతకం ఉంటాయి. రెండో చిత్రంలో అమెరికా జాతిపితల చారిత్రక పెయింటింగ్ ఉంటుంది. జులైలో అమెరికా 250వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని పరిమిత సంఖ్యలో ఈ ప్రత్యేక పాస్‌పోర్టులను విడుదల చేస్తున్నట్టు స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి టామీ పిగోట్ తెలిపారు. ఈ లిమిటెడ్ ఎడిషన్

మొదటిపేజీ తరువాయి...

పాస్‌పోర్టులను అదనపు రుసుము లేకుండా కేవలం వాషింగ్టన్‌లో మాత్రమే అందుబాటులో ఉంచుతామని, స్టాక్ ఉన్నంతవరకే ఇవి లభిస్తాయని ఓ అధికారి వెల్లడించారు. ప్రజాస్వామ్య దేశాల్లో అధికారంలో ఉన్న నేతల చిత్రాలను పాస్‌పోర్టులపై ముద్రించడం అత్యంత అరుదు. చాలా దేశాలు తమ చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి సౌందర్యం లేదా జాతీయ చిహ్నాలను ఉపయోగిస్తాయి. ప్రస్తుత అమెరికా పాస్‌పోర్టుల్లో కూడా స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, చంద్రుడిపై కాలు మోపిన చారిత్రక ఘట్టం వంటి చిత్రాలు ఉన్నాయి. గతేడాది అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్రంప్ ప్రభుత్వ సంస్థలపై తన వ్యక్తిగత ముద్రను బలంగా వేస్తున్నారు. రాజధానిలోని పలు ప్రభుత్వ భవనాలపై ఆయన బ్యానర్లు ఏర్పాటు చేశారు. కెన్నడీ సెంటర్‌కు కూడా ఆయన పేరును జోడించారు. అంతేగాక గత నెలలో డాలర్ నోట్లపై ట్రంప్ సంతకం కూడా ముద్రించనున్నట్టు ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకటించడం సంచలనంగా మారింది. సాధారణంగా బ్రిటన్ వంటి దేశాల్లో దేశాధినేతగా రాజు చిత్రం కరెన్సీపై ఉన్నా, వారు ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనరన్న విషయం తెలిసిందే.

# ఆగస్టులోనే పరిషత్ ఎన్నికలు



విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా.. ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు.మరోవైపు.. ఇప్పటికే మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగనుంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, స్కూళ్లను మరింత బాగు చేయడం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు.. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు కులగణన లేదా తాజా జనగణన లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ జనగణన ప్రక్రియ ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలా వద్దా అని రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది. రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం.. జూలై నెల చివరి నాటికి రాష్ట్రంలో జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ తర్వాత ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అప్పటి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు కొనసాగనున్నాయి.

## మే 4న బీజేపీ హ్యాట్రిక్ ఖాయం..

# ఐదు రాష్ట్రాల్లో మాదే విజయం

## ప్రధాని మోదీ



ఢిల్లీ:ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ చారిత్రక విజయం సాధించడం ఖాయమని, బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంటుందని ప్రధాని మోదీ అన్నారు. మే 4న వెలువడే ఫలితాలు దేశాభివృద్ధిని మరింత బలోపేతం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని హర్దోయిలో బుధవారం జరిగిన గంగా ఎక్స్‌ప్రెస్ వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "పశ్చిమ బెంగాల్‌లో రెండో దశలో కూడా ఓటర్లు భారీ ఎత్తున ఓటింగ్?లో పాల్గొంటున్నారు. ఈసారి ఎన్నికలు గతంలోలాగా భయానక వాతావరణంలో కాకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. గత ఆరు, ఏడు దశాబ్దాలలో ఎప్పుడూ ఇలా ఎన్నికలు జరగలేదు. పశ్చిమ బెంగాల్ ఓటర్లు భారీ స్థాయిలో ఓటింగ్‌లో పాల్గనడం ప్రజాస్వామ్యం బలోపేతానికి, రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనం. ఈ విషయంలో బెంగాల్ ప్రజలకు నా ధన్యవాదాలు. ఓటింగ్?కు ఇంకా కొన్ని గంటల సమయం ఉంది. ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఇటీవల బిహార్ ఎన్నికలు, తర్వాత గుజరాత్ సివిల్ ఎన్నికలలో విజయం తర్వాత ఇప్పుడు వెలువడబోయే ఫలితాలతో బీజేపీ హ్యాట్రిక్ సాధించడం ఖాయం. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది. మే 4న వెలువడబోయే ఫలితాలు దేశాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తాయి. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటేయడం ద్వారా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు తాము మహిళా వ్యతిరేకులమని నిరూపించుకున్నాయి.యూపీ ప్రగతిని చూసి సమాజ్‌వాదీ పార్టీ అసంతృప్తితో ఉంది. వాళ్లు ఇంకా యూపీని వెనక్కు తీసుకెళ్తామని అనుకుంటున్నారు. సమాజాన్ని విడదీయాలని చూస్తోంది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు మహిళా వ్యతిరేక పార్టీలే కాకుండా.. దేశ అభివృద్ధి వ్యతిరేక పార్టీలు కూడా" అంటూ మోదీ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరతపై ప్రభుత్వం క్లారిటీ..

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, : తెలంగాణలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఇంధన ధరలు భారీగా పెరగబోతున్నాయంటూ వ్యాపించిన వదంతుల వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రజలు ఆందోళనతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేస్తుండటంతో బంకుల వద్ద భారీ రద్దీ ఏర్పడి, డిమాండ్ అకస్మాత్తుగా పెరిగిందని వివరించారు. ఈ పరిస్థితికి పలు కారణాలు దోహదం చేశాయని ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయనే ప్రచారం ప్రజల్లో ఆందోళన రేకెత్తించింది. దీనికి తోడు పారిశ్రామిక అవసరాలకు వాడే డీజిల్ ధర లీటరుకు రూ.150కి చేరడంతో ఆ వినియోగదారులు కూడా తక్కువ ధరకే లభించే సాధారణ బంకులపై ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో ఏపీ, మహారాష్ట్ర వంటి సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు కూడా తెలంగాణలోని బంకుల్లోనే ఇంధనం నింపుతుండటంతో డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. దీంతో వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్ముడైపోయి, బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సరఫరాను సాధారణం కంటే 126 శాతం పెంచినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను వేగవంతం చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర చమురు కంపెనీలకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,100 ట్యాంకర్లను నిరంతర సరఫరా కోసం రంగంలోకి దించారు. ఈ నెల 27వ తేదీ నాటికి రోజువారీ డీజిల్ పంపిణీ 151 శాతం, పెట్రోల్ పంపిణీ 95 శాతానికి పెరిగింది. ప్రస్తుతం పంట కోతలు, ధాన్యం కొనుగోళ్ల సమయం కావడంతో రైతులకు, రవాణా రంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి మూడు గంటలకోసారి బంకుల్లోని నిల్వలను సమీక్షిస్తూ, కొరత ఉన్న ప్రాంతాలకు తక్షణమే ట్యాంకర్లను పంపిస్తున్నారు. ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

# దర్శకుడు, జర్నలిస్ట్ రఘురామ్ హఠాన్మరణం



హైదరాబాద్,ఏప్రిల్ 29 : తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుంది. ప్రముఖ దర్శకుడు, సీనియర్ జర్నలిస్ట్ బండి రఘురామ్ ( 56) కన్నుమూశారు. హైదరాబాద్ మధురానగర్ లో నివాసముంటున్న ఆయన.. మంగళవారం వాకింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే బంధువులు, సన్నిహితులు ఆస్పత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జగిత్యాల జిల్లాకు చెందిన బండి రఘురామ్ కేవలం సినీ దర్శకుడే కాదు. జర్నలిజంలో ఎం.ఫిల్, ఇంగ్లీష్ లిటరేచర్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. లిబియన్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన, సినిమాలపై ఉన్న మక్కువతో ఆ ఉద్యోగాన్ని వదిలి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ప్రముఖ దర్శకుడు సానా యాదిరెడ్డి వద్ద 'పిట్టలదొర', 'బ్రహ్మచారి' వంటి చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా, కో-డైరెక్టర్‌గా పనిచేసి దర్శకత్వ మెళకువలు నేర్చుకున్నారు. 2004లో శివాజీ, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన 'వరం' చిత్రంతో రఘురామ్ దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించక పోయినప్పటికీ, దర్శకుడిగా ఆయన ప్రతిభను చాటుకుంది. ఆ తర్వాత పలు చిత్రాలకు రైటర్‌గా, ఘోస్ట్ రైటర్‌గా తన సేవలను అందించారు. ఇటీవల మళ్ళీ మెగాఫోన్ పట్టేందుకు ప్రయత్నాలు చేస్తూ, స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్న తరుణంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సినిమాల్లోకి రాకముందు, వచ్చాక కూడా రఘురామ్ జర్నలిజం రంగంలో చురుగ్గా ఉండేవారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఈటీవీ, వీ6 వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో స్పెషల్ కరస్పాండెంట్‌గా పనిచేశారు. ముఖ్యంగా ఆయన ఇచ్చే సినిమా రివ్యూలకు, విశ్లేషణలకు పాఠకుల్లో మంచి గుర్తింపు ఉండేది. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, జర్నలిస్ట్ మిత్రులు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేస్తున్నారు. రఘురామ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒకేసారి అటు సినీ రంగంలో, ఇటు మీడియా రంగంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం

అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజక వర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి మీద నాకు

మొదటిపేజీ తరువాయి...



గెట్టు పంచాయతీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమీ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలా మంది జనాలు భావించారని కేటీఆర్ వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

## ముందున్నది మండుటెండల కాలం

మొదటిపేజీ తరువాయి...

అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, 12 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది. 2016 ఏప్రిల్ 26న మంచిర్యాల జిల్లా దండేపల్లిలో నమోదైన 48.8 డిగ్రీల తర్వాత ఈ నెలలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత అని పేర్కొన్నది. దీంతో ఆదిలాబాద్, నిర్మల్, పెద్దపల్లి, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, నల్లగొండ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నదని వివరించింది. ప్రజలకు బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రతలు తీసుకోవాలని కోరింది. ఇదిలా ఉండగా, బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కరిసే అవకాశం ఉన్నదని తెలిపింది.

ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో ఢిల్లీతో సహా 21 రాష్ట్రాలకు జాతీయ మానవ హకుల కమిషన్ పలు కీలక సూచనలు చేసింది. వృద్ధులు, గర్భిణులు, పిల్లలతోపాటు ఉపాధిహామీ కూలీలపై ఈ ఎండల ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరించింది. అలాంటి వారి రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరింది. 2019 నుంచి 2023 మధ్య కాలంలో వడదెబ్బ వల్ల 3,712 మంది మరణించినట్టు గుర్తుచేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హీట్ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి, బలహీనవర్గాలకు మంచినీరు, ఆశ్రయం, వైద్య సహాయం అందించాలని సూచించింది.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి...



పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

## కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్న ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి...

వారణాసి: ప్రధాని నరేంద్ర మోదీ వారణాసిలో పర్యటిస్తున్నారు. ఉదయం ఆయన కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు. అభిషేకం, అర్చన చేశారు. వారణాసిలో మెగా రోడ్‌షో నిర్వహించనున్నారు. ఆ తర్వాత గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ఆయన ప్రారంభిస్తారు. విశ్వనాథుడి ఆలయంలో వేద మంత్రోచ్చరణల నడుమ ఆయన పూజలో పాల్గొన్నారు. శివుడికి అభిషేకం చేశారు. హారతి ఇచ్చారు. మాతా అన్నపూర్ణదేవి, గంగా మాతలను కూడా ఆయన దర్శించుకున్నారు. ఆ పిక్స్‌ను మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో రిలీజ్ చేశారు. హర్ హర్ మహాదేవ్ అని ట్యాగ్ చేశారు. కాశీలోని బాబా విశ్వనాథ్ మందిరంలో దర్శనం, పూజ చేయడం సౌభాగ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు.దేశంలోని ప్రతి పౌరుడు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని బోలేనాథుడిని వేడుకున్నట్లు తెలిపారు. మాతా అన్నపూర్ణేశ్వరి, గంగా మాతల దర్శనం తనకు గాఢమైన శాంతిని ఇస్తుందన్నారు. ఆమె చల్లని చూపు ప్రతి ఒక్కరిలో పాజిటివ్ ఎనర్జీ ఇవ్వాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కాశీ ప్రజలకు మరోసారి వందనాలు అంటూ మోదీ తన పోస్టులో రాశారు.

## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్ భేటీ

మొదటిపేజీ తరువాయి...

ఇటీవలే యూపీఎస్సీ డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపిన విషయం తెలిసిందే. అందులో సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రా పేర్లు ఉన్నాయి.

అయితే ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్ కావడంతో డీజీపీ హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్(-హెచ్ఓపీఎఫ్)గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డీజీపీలు నియమితులైన అందరూ తొలుత ఇంచార్జి డీజీపీగాలు బాధ్యతలు నిర్వహించగా.. సీవీఆనంద్ మాత్రం పూర్తిస్థాయి డీజీపీగా నియమితులు కావడం గమనార్హం. డీజీపీగా 2028 జూన్ వరకు సీవీ ఆనంద్ కొనసాగనున్నారు.

# సంపాదకీయం

## మండే సూరీడు...

సూర్య భగవానుడు మండిపోతున్నాడు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మూడు రోజుల క్రితం వరకు చల్లబడ్డ వాతావరణం.. ఒక్కసారిగా వేడెక్కింది. సోమవారం రాష్ట్రంలోనే నిర్మల్ మండలంలోని అక్కాపూర్ గ్రామంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. వేసవి కాలం ముందే వచ్చేసింది. మార్చి నెల ఆరంభం నుంచే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. మరో 2 నెలలు కష్టమేనని చెప్పింది. ప్రస్తుతం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఇక మే నెలలో నలభై ఐదు డిగ్రీలు దాటే అవకాశముందని అంచనా వేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.అనేక ప్రాంతాల్లో సాధరణం కంటే నాలుగైదు డిగ్రీలు అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక వాడగాల్పులు కూడా ప్రారంభమయ్యాయి. ఉదయం వేళ కొంత చల్లగాలులు వీస్తున్నా ఉదయం పది గంటల నుంచి మాత్రం వేడిగాలుల తీవ్రత ప్రారంభం అవుతుండటంతో వడదెబ్బ తగిలే అవకాశముందని వాతారణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుందని, ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా అనేక వ్యాధులు సంక్రమించే అవకాశముందని, డీహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రజలు తరచూ నీటిని తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు.తెలంగాణలోనూ హైదరాబాద్ నగరం ఉదయం పది గంటలకే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారు ఇంటి నుంచి బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ప్రజలు ఇప్పటికే అనేక వ్యాధులు బారిన పడి ఆసుపత్రులలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల వంటి వాటితో వస్తున్నారని, కొందరు జ్వరంతో స్పృహకోల్పోతున్నారని కూడా చెబుతున్నారు. ఎండల తీవ్రతకు వ్యాపారాలు దెబ్బతినడంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఆహార విషయాల్లో కూడా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీ సహా ఉత్తర భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ వీకెండ్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీలోని కొన్ని ఏరియాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటాయి. ఎండల తీవ్రత పెరగడంతో అధికారులు ఈ హెచ్చరికలు జారీ చేశారు.రాబోయే రెండు, మూడు రోజుల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా మధ్య, పశ్చిమ భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.వేసవికాలంలోని తీవ్రమైన ఎండలు ప్రాణాంతకంగా మారొచ్చు. తీవ్రమైన వేడి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవడమే కాకుండా ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం కావచ్చు.ఉత్తర, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు వారాంతంలో మరో 2-3 డిగ్రీల సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని శుక్రవారం వాతావరణ శాఖ తెలిపింది.ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడానికి పాఠశాలలకు ఢిల్లీ విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది.బహిరంగ ప్రదేశాల్లో క్లాస్‌లు నిర్వహించకూడదని, ఎండలో జరిగే స్కూల్ అసెంబ్లీలను తగ్గించాలని లేదా ఇండోర్‌లో నిర్వహించాలని సూచించింది.పిల్లలు నీళ్లు తాగాలని గుర్తు చేసేందుకు ప్రతి 45-60 నిమిషాలకు ఒకసారి బెల్ మోగించాలని కూడా సూచించింది.2024లో భారత్ ఎదుర్కొన్న మూడింట ఒకవంతు వడగాల్పులకు వాతావరణ మార్పులే కారణమని ఆ ఏడాది మెడికల్ జర్నల్ లాన్సెట్ ప్రచురించిన ఒక రిపోర్టులో పేర్కొన్నారు.2024లో తీవ్రమైన ఎండల కారణంగా దాదాపు 247 బిలియన్ గంటల(24,700 కోట్ల గంటలు) పని సమయాన్ని కోల్పోయినట్లు, దానివల్ల 19,400 కోట్ల డాలర్ల ఆదాయం నష్టపోయినట్లు ఈ రిపోర్ట్ అంచనా వేసింది.ప్రధానంగా వ్యవసాయం, నిర్మాణరంగం వంటి సెక్టార్లు ప్రభావితమైనట్లు పేర్కొంది.ఎక్కువ సమయం పాటు తీవ్రమైన వేడికి గురవ్వడం వల్ల ఆరోగ్యంపై పలు దుష్ప్రభావాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు.ఉష్ణోగ్రతలు పెరిగితే డీహైడ్రేషన్, వడదెబ్బ, గుండె సంబంధిత ఒత్తిడి, మరణం సంభవించే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే కార్మికుల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.వేడి ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 3 నుంచి 4 లీటర్లు నీరు తాగాలి. కాకరకాయ, దోసకాయ, సొరకాయ వంటి వాటర్ రిచ్ కూరగాయలు డైట్లో చేర్చుకోవాలి. ఇవి శరీరాన్ని కూల్‌గా ఉంచుతాయి. నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్‌మెలన్, మస్క్‌మెలన్ కూడా తీసుకోవచ్చు. ఇవి మీకు ఫ్రెష్ ఫీల్ ఇస్తాయి. బొప్పాయిని కూడా వేసవిలో తీసుకుంటే మంచిది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేసి.. శరీరాన్ని లైట్‌గా ఉండేలా చేస్తుంది.మజ్జిగ శరీరానికి చల్లదనం ఇచ్చి డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. నిమ్మరసం విటమిన్ అతో పాటు ఎలక్ట్రోలైట్స్ అందిస్తుంది. కొబ్బరి నీరు నేచురల్ ఎలక్ట్రోలైట్ డ్రింక్? అవుతుంది. వెంటనే ఎనర్జీ అందిస్తుంది. వేసవిలో ఎక్కువ మసాలాలు ఉండేవి కాకుండా లైట్ ఫుడ్స్ తీసుకుంటే మంచిది. అవి సులభంగా జీర్ణమవుతాయి.ఎండలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. కానీ బయటకు వెళ్లాల్సి వస్తే.. నీరు తీసుకెళ్లండి. ఎక్కువ సేపు ఎండలో ఉండొద్దు. లైట్, కాటన్ దుస్తులు వేసుకోండి. మధ్యాహ్నం 12 నుంచి 3మధ్య బయటకు వెళ్లడంతగ్గించండి. అలాగే ఫుడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ఇవి డీహైడ్రేషన్, అలసట వంటివి తగ్గిస్తాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా హెల్ప్ చేస్తాయి

# కోదాడలో భారీగా నకిలీ కాఫీ, సిగరెట్లు పట్టివేత



సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలోని కోదాడ పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని సాగుతున్న నకిలీ కాఫీ, సిగరెట్లు అమ్ముతున్న ముఠాగుట్టును పోలీసులు రట్టు చేశారు. వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఈ అక్రమ వ్యాపారంపై పట్టణ పోలీసులు ఉక్కుపాదం మోపి, భారీగా నకిలీ సరుకులను మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పట్టణ సీఐ శివశంకర్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి నకిలీ 'బ్రూ' కాఫీ ప్యాకెట్లు, సిగరెట్లు ఇతర సరుకులు తెచ్చి కోదాడతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా విక్రయిస్తున్న ముఠాపై విశ్వసనీయత సమాచారం మేరకు పట్టణంలోని వెంకటేశ్వర నగర్ లో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు రూ.3 లక్షల విలువైన నకిలీ 'బ్రూ' కాఫీ ప్యాకెట్లు, సిగరెట్ ప్యాకెట్లు, ఇతర సరుకులను సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో పావులూరి నారాయణమూర్తి, అనుప్ అగర్వాల్, సతీష్ ఏడిద అనే ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్స్ కూడా తీసుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ ప్యాకేజింగ్ చేసి, అమాయక వినియోగదారులను మోసం చేస్తూ భారీగా అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యతలేని పదార్థాలతో తయారైన ఈ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారే అవకాశముందని హెచ్చరించారు. ఈ నకిలీ రాకెట్ వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను వెలికితీయడానికి పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందు పై ప్రతిష్టమైన చర్యలు

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




ఆదిలాబాద్, ఏప్రిల్ : 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) : స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది అందరితో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టి, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎండాకాలం నేపథ్యంలో చెరువులు, వాగులు, నదుల వద్ద ఈతకు వెళ్లే యువతకు భద్రతా సూచనలు విస్తృతంగా చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లోతు తెలియని ప్రదేశాల్లో ఈతకు దిగకూడదని, మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించేలా ప్రజలకు చైతన్యం కల్పించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుల విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని, రైతులను మోసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలకు సంబంధించి సమగ్ర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కారాలు చూపేలా సిబ్బందికి శిక్షణ అందించారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది పనితీరు మెరుగుపడేలా ఎస్హెచ్‌ఓలు పర్యవేక్షణ పెంచాలని, ప్రతి ఒక్కరికీ సమాన విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రాత్రి సమయాల్లో గస్తీ మరింత బలోపేతం చేసి, అసాంఘిక కార్యకలాపాలు, గ్యాంబ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను, నేరాలను, ఆర్థిక నేరాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో సిసిటిఎన్ఎస్, సిడిఓ, డయల్-100, బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్, రికార్డులు పెండింగ్స్ లేకుండా సమయానుకూలంగా నవీకరించాలన్నారు. నేరస్తుల ఫింగర్ ప్రింట్లను సేకరించి ఆన్లైన్‌లో నమోదు చేయడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసిటివి కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సెక్షన్ ఇన్‌చార్జిల విధులు సక్రమంగా అమలవుతు న్నాయో లేదో సీఐ స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు (పరిపాలన) పి. మౌనిక , బి. సురేందర్ రావు ఓఎస్డీ, ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే , శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్ మరియు సిఐలు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఎన్ఐబి, ఐటి కోర్, పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్, ఏప్రిల్:29(తెలంగాణ వాణి ప్రతినిధి): ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలు..

### కన్నీరుమున్నీరవుతున్న రైతన్న.. బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం నిర్వహణపై అన్నదాతల ఆగ్రహం





రాయికోడ్:ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం నిర్వహణ లోపాలు సామాన్య రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. రాయిపల్లి శివారులో ఏర్పాటు చేసిన డెలివరీ సిస్టన్ ద్వారా సాగునీరు అందించడంలో అధికారులు అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరి వల్ల పంటలు కళ్ళముందే ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రబీ సీజన్‌లో శనగ సాగు అనంతరం, నీటి లభ్యత ఉంటుందనే నమ్మకంతో జొన్న పంట వేసిన రైతులకు ఇప్పుడు గడ్డు కాలం ఎదురవుతోంది.?ఇందూర్ గ్రామానికి చెందిన అలిగె సామెల్ అనే రైతు ఉదంతం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్న ఆయన, ఎత్తిపోతల నీరు వస్తుందన్న ఆశతో ఒక ఎకరంలో జొన్న సాగు చేశారు. ప్రారంభంలో రెండు తడులు అందడంతో పంట ఏపుగా పెరిగి కాత కాసే దశకు చేరుకుంది. సరిగ్గా ఈ కీలక సమయంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో పచ్చని పంట కాస్తా ఎండిపోయి పశువుల మేతగా మారుతోందని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. క్షేత్రస్థాయిలో సమస్యలు జటిలమవుతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు కొన్ని చిన్న ట్యాంకుల వద్ద నీరు వృధాగా వృధా అవుతుంటే, మరోవైపు అవసరమున్న చోట పైపులైన్ లీకేజీల నెపంతో నీటిని నిలిపివేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై ఎత్తిపోతల సూపర్వైజర్ నవాజ్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా, "జేసీబీతో తవ్వి లీకేజీ బాగు చేస్తాం" అని కాలయాపన చేస్తున్నారే తప్ప ఆచరణలో చర్యలు శూన్యమని సామెల్ వాపోయారు. పెట్టిన పెట్టుబడి కూడా రాక, అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని, తక్షణమే లిఫ్ట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎండిపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే

## ఇర్రి రమణారెడ్డి



బచ్చన్నపేట, ఏప్రిల్ 29 : ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి మండిపడ్డారు. బుధవారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పేరుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతు వ్యతిరేక విధానాలే అవలంభిస్తుందన్నారు. ఐదు సార్లు వేయాల్సిన రైతు బంధు రెండుసార్లు వేసి చేతులు దులుపుకుందన్నారు. ఎరువుల కోసం రైతులు నానా తండాలు పడేలా చేసిందని విమర్శించారు. ఎంతో ఆర్భాటంతో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు కుప్పలుగా దాన్యం పేరుపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోకపోతే, జనగామ జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెట్కూరి రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుక్కల బాల కిషన్, మాజీ సర్పంచులు భవాని, తాతి రెడ్డి శశిధర్ రెడ్డి, సార్ల కిష్టయ్య, రైతులు రవీందర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, బుచ్చయ్య, యాదగిరి, ఎల్లారెడ్డి, రవి, సుమన్, మహేష్, మధు, మహేష్, సంతోష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాకు సంబంధించి గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



నిర్మల్, ఏప్రిల్:29(తెలంగాణ వాణి ప్రతినిధి): ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువతకు ఉద్యోగ కల్పన కొరకు ఏర్పాటుచేసిన జాబ్ మేళా గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో, బుధవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీన ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయనున్న జాబ్‌మేళాలో అర్హులైననిరుద్యోగ యువత పాల్గొన వచ్చుననిఅన్నారు. పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లేదా, https://satg.telangana.gov.in/prajapalana వెబ్ సైట్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవచ్చునని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా జనసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి విలేకరి) తెలంగాణ జన సమితి పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో ని కొత్త బస్టాండ్ లో తెలంగాణ జన సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్ జెండా ఆవిష్కరించారు.

జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పై పోరాటం లో తెలంగాణ జన సమితి పార్టీ ముందు ఉంటుంది,నిరంతరం ప్రజా సమస్యలపై, విద్యార్థి-నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీఅని రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు కంతి రమేష్, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి,రెబ్బటి మల్లయ్య యాదవ్,కనక మహేష్, బద్దీ రాములు తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి పూలు కాదు.. తెలంగాణలో దొరికే దీని జ్యూస్ తాగితే నూరేళ్లు బతుకుడు పక్కా..





అడవి బిడ్డలకు ఆయువు నిచ్చే చెట్టు. కరువు కాటకాల నుండి కాపాడిన చెట్టు. పుట్టుక నుండి చావు వరకు బతుకుతో బంధం అల్లుకున్న చెట్టు. అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు, అడవి బిడ్డలకు వరప్రదాయినిగా కొనసాగుతున్న చెట్టు. అదే ఇప్ప చెట్టు.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. ఆ చెట్టు ప్రసాదించే ఇప్ప పండ్లతో ఇప్ప సారా తయారీ చేస్తే ఆదాయానికి ఆదాయం ఆరోగ్యానికి ఆరోగ్యం అంటూ అసెంబ్లీ సాక్షిగా చర్చ తెర పైకి రావడ తో రాష్ట్రమంతా ఇప్ప పేరు మోరుమోగిపోతోంది. ఇంతకీ ఇప్ప పువ్వు కున్న ప్రత్యేకత ఏంటీ.. ఇప్ప పువ్వు నుండి ఏమేమి తయారు చేస్తారు. ఆదివాసీల కల్పతరువుగా ఇప్ప ఎందుకు కొనసాగుతుందో తెలియాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్‌కు వెళ్లాల్సిందే. 2018 లో ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'నేటివ్ బ్రూస్' డైరెక్టర్ సుసాన్ దయాస్ ఇప్పపూలతో మద్యం తయారీ యూనిట్ లభించింది. విదేశాల్లో ప్రముఖంగా వినిపించే టకీలా, సేక్, పిస్కో అంతర్జాతీయంగా ఆదరణ పొందాయి. తాజాగా మన తెలంగాణ కూడా ఇప్పసారాకూ అలాంటి బ్రాండ్ తీసుకురావాలన్న నినాదం బలంగానే వినిపిస్తోంది.చూడాలి మరీ శతబ్దాల క్రితమే దక్కన్ నేలపై ఓవెలుగు వెలిగిన ఇప్ప సారామళ్లీ ఈ కాలంమద్యం ప్రియుల జివ్వ రుచిని తీరుస్తుందో లేదో చూడాలి. ఇప్ప సారా స్వచ్ఛంగా కాస్తే మాత్రం రారాజై వెలుగొందదండం ఖాయం అంటోంది ఆదివాసీ సమాజం.

2018 లో ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'నేటివ్ బ్రూస్' డైరెక్టర్ సుసాన్ దయాస్ ఇప్పపూలతో మద్యం తయారీ యూనిట్ లభించింది. విదేశాల్లో ప్రముఖంగా వినిపించే టకీలా, సేక్, పిస్కో అంతర్జాతీయంగా ఆదరణపొందాయి. తాజాగామన తెలంగాణ కూడా ఇప్పసారాకూ అలాంటి బ్రాండ్ తీసుకురావాలన్న నినాదం బలంగానే వినిపిస్తోంది. చూడాలి మరీ శతబ్దాల క్రితమే దక్కన్ నేలపై ఓ వెలుగు వెలిగిన ఇప్ప సారా మళ్లీ ఈ కాలం మద్యం ప్రియుల జివ్వ రుచిని తీరుస్తుందో లేదో చూడాలి. ఇప్ప సారా స్వచ్ఛంగా కాస్తే మాత్రం రారాజై వెలుగొందదండం ఖాయం అంటోంది ఆదివాసీ సమాజం.

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో తయారవుతున్న ఇప్పపూల లడ్డూలు దేశవ్యాప్తంగా ప్రాచూర్యం పొందాయి. తాజాగా మన్ కీ బాత్ లోను దేశ ప్రదాని నరేంద్ర మోడీ ఇప్ప పువ్వుల లడ్డూల గొప్ప తనాన్ని ప్రస్తావించారు కూడా. ఈ లడ్డూలు తినడం వల్ల రక్తహీనత, నీరసం, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుందని చెపుతున్నారు ఆదివాసీలు. ఇప్ప చెట్టు ఆకుల నుంచి తీసిన సహజ రంగుని పట్టు పరిశ్రమలో ఉపయోగిస్తామని.. ఇప్ప గింజల నుంచి నూనె తీసి కీళ్ల నొప్పులు, చర్మ రోగాలకు మర్దనా చేస్తే బాగా పని చేస్తుందని ఆదివాసీ పెద్దలు చెపుతున్నారు. నూనె తీయగా మిగిలిన గింజల పిప్పిని మొక్కలకు ఎరువుగా వాడతారు. ఇప్ప నూనెని ఆలుగడ్డ, వేరు శనగ పంటలలో కాండం కుళ్లు తెగుళ్లను నివారించడానికి ఉపయోగిస్తారు. ఇక సారా విషయానికి వస్తే 2021లో మధ్యప్రదేశ్ ఇప్పసారాను వారసత్వ మద్యంగా ప్రకటించింది. మహారాష్ట్ర ప్రభుత్వం స్థానిక గిరిజన తెగలు ఇప్ప పూలు సేకరించొచ్చు, నిల్వ చేసుకోవచ్చంటూ పాత చట్టాలలో మార్పులు తెచ్చింది. ఇదే ఏడాదిలోనే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ సంస్థ 'అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ' గిరిజనులు సేకరించి ఎండబెట్టిన ఇప్ప పూలను ఫ్రాన్స్‌కు ఎగుమతి చేసింది.

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో తయారవుతున్న ఇప్పపూల లడ్డూలు దేశవ్యాప్తంగా ప్రాచూర్యం పొందాయి. తాజాగా మన్ కీ బాత్ లోను దేశ ప్రదాని నరేంద్ర మోడీ ఇప్ప పువ్వుల లడ్డూల గొప్ప తనాన్ని ప్రస్తావించారు కూడా. ఈ లడ్డూలు తినడం వల్ల రక్తహీనత, నీరసం, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుందని చెపుతున్నారు ఆదివాసీలు. ఇప్ప చెట్టు ఆకుల నుంచి తీసిన సహజ రంగుని పట్టు పరిశ్రమలో ఉపయోగిస్తామని.. ఇప్ప గింజల నుంచి నూనె తీసి కీళ్ల నొప్పులు, చర్మ రోగాలకు మర్దనా చేస్తే బాగా పని చేస్తుందని ఆదివాసీ పెద్దలు చెపుతున్నారు. నూనె తీయగా మిగిలిన గింజల పిప్పిని మొక్కలకు ఎరువుగా వాడతారు. ఇప్ప నూనెని ఆలుగడ్డ, వేరు శనగ పంటలలో కాండం కుళ్లు తెగుళ్లను నివారించడానికి ఉపయోగిస్తారు. ఇక సారా విషయానికి వస్తే 2021లో మధ్యప్రదేశ్ ఇప్పసారాను వారసత్వ మద్యంగా ప్రకటించింది. మహారాష్ట్ర ప్రభుత్వం స్థానిక గిరిజన తెగలు ఇప్ప పూలు సేకరించొచ్చు, నిల్వ చేసుకోవచ్చంటూ పాత చట్టాలలో మార్పులు తెచ్చింది. ఇదే ఏడాదిలోనే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ సంస్థ 'అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ' గిరిజనులు సేకరించి ఎండబెట్టిన ఇప్ప పూలను ఫ్రాన్స్‌కు ఎగుమతి చేసింది.

ఎండ కాలంలో ఆరోగ్య ప్రదాతగా నిలిచే ఇప్ప పువ్వును నిల్వ ఉంచుకుని వర్షాకాలంలో చిక్కుడు గింజలు, అలసందలతో కలిపి ఉడికించి అంబలి కాస్తామని చెపుతున్నారు. వేసవి కాలం వచ్చిదంటే చాలు వేకువ జామునే సమీప అటవీ క్షేత్రంలోకి వెళ్లి చెట్టు నుంచి రాలిన ఇప్పపూలను బుట్టల్లో సేకరించడం.. వాటిని ప్రత్యేక పద్ధతిలో వారం రోజుల పాటు ఎండబెట్టిన తర్వాత గిరిజన సహకార సంస్థ(జీసీసీ)లో విక్రయించడంతో జీవనం సాగిస్తారు అడవి బిడ్డలు. శ్రీరామ నవమి నాడు భద్రాద్రి రామయ్యకు ఇప్పపూలను నివేదించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతూ ఉంది. ఆదివాసీ పండుగలు, పెళ్లిలు, పేరంటాలు సంబురాలు, సంస్కృతి సంప్రదాయాల్లో ఇప్ప సారా తాగడం ఆచారం. ఎండ కాలంలో ఆరోగ్య ప్రదాతగా నిలిచే ఇప్ప పువ్వును నిల్వ ఉంచుకుని వర్షాకాలంలో చిక్కుడు గింజలు, అలసందలతో కలిపి ఉడికించి అంబలి కాస్తామని చెపుతున్నారు. వేసవి కాలం వచ్చిదంటే చాలు వేకువ జామునే సమీప అటవీ క్షేత్రంలోకి వెళ్లి చెట్టు నుంచి రాలిన ఇప్పపూలను బుట్టల్లో సేకరించడం.. వాటిని ప్రత్యేక పద్ధతిలో వారం రోజుల పాటు ఎండబెట్టిన తర్వాత గిరిజన సహకార సంస్థ(జీసీసీ)లో విక్రయించడంతో జీవనం సాగిస్తారు అడవి బిడ్డలు. శ్రీరామ నవమి నాడు భద్రాద్రి రామయ్యకు ఇప్పపూలను నివేదించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతూ ఉంది. ఆదివాసీ పండుగలు, పెళ్లిలు, పేరంటాలు సంబురాలు, సంస్కృతి సంప్రదాయాల్లో ఇప్ప సారా తాగడం ఆచారం. ఆదివాసి జీవనంలో ఈ ఇప్పపువ్వు సారా అతి ప్రాచీనమైనది, ప్రధానమైనది, అతి పవిత్రమైనది కూడ. ఈ సారాని సేవించడం ద్వారా రోగనిరోధకశక్తి మెరుగు పడుతుందని ఆదివాసీల నమ్మకం. అందుకే దీనిని స్త్రీ, పురుషులు, చిన్నపిల్లలనే తేడా లేకుండా మేమంతా సేవిస్తామంటున్నారు ఆదివాసీలు. పండుగలు, ఇలవేల్పు జాతరలు, పెళ్లిళ్లు, దశ దిన కార్యాలు ఇలా చావైనా బ్రతుకైనా.. మంచి అయినా చెడు అయినా ఉమ్మడిగానే జరుపుకుంటామని.. ఇప్ప సారాను అంతా కలిసే సేవిస్తామంటున్నారు. ఇప్పపువ్వులను కుండలో 9 రోజులు నానబెట్టి కుండపై చిన్న కుండ పెట్టి ఆవిరి ద్వారా సార తీస్తామని చెపుతున్నారు. ఒక్క ఇప్ప పువ్వులేమిటి ఇప్ప చెట్టు ఆకులు, కాయలు, పువ్వులు, బెరడు అన్నీ మాకు పంచ ప్రాణాలే అని.. మమ్మల్ని కాపాడుకుంటున్న దైవం ఈ ఇప్ప చెట్టు అని చెపుతున్నారు ఆదివాసీలు. అందుకే మేము నివాసముండే అటవీ ప్రాంత సమీపాల్లో చుట్టూ ఇప్పచెట్లు ఉండేలా చూసుకుని వసతి ఏర్పాటు చేసుకుంటామని చెపుతున్నారు. నిపుణులు సైతం ఎండ బెట్టిన ఇప్ప పూలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజలవణాలు, పీచు పదార్థాలు, క్యాల్సియం, పాస్పరస్, కెరోటిన్, విటమిన్ సి, సక్లోజ్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెపుతున్నారు. తెలంగాణా ప్రభుత్వం ప్రొత్సహాకాలు అందిస్తే స్వచ్ఛమైన ఇప్ప సారాను తయారు చేస్తాం అంటున్నారు. సారానే కాదు ఇప్పపూలతో నాన్ ఆల్కహాలిక్ బేవరేజెస్, మిక్సిడ్ ఫ్రూట్ జామ్, జెల్లీ వంటి ప్రాచుర్యం ఉన్న ఆహార పదార్థాలను తయారు చేస్తామంటున్నారు ఆదివాసీ ఆహరం అందిస్తున్న జాజుభాయి.

ఆదివాసి జీవనంలో ఈ ఇప్పపువ్వు సారా అతి ప్రాచీనమైనది, ప్రధానమైనది, అతి పవిత్రమైనది కూడ. ఈ సారాని సేవించడం ద్వారా రోగనిరోధకశక్తి మెరుగు పడుతుందని ఆదివాసీల నమ్మకం. అందుకే దీనిని స్త్రీ, పురుషులు, చిన్నపిల్లలనే తేడా లేకుండా మేమంతా సేవిస్తామంటున్నారు ఆదివాసీలు. పండుగలు, ఇలవేల్పు జాతరలు, పెళ్లిళ్లు, దశ దిన కార్యాలు ఇలా చావైనా బ్రతుకైనా.. మంచి అయినా చెడు అయినా ఉమ్మడిగానే జరుపుకుంటామని.. ఇప్ప సారాను అంతా కలిసే సేవిస్తామంటున్నారు. ఇప్పపువ్వులను కుండలో 9 రోజులు నానబెట్టి కుండపై చిన్న కుండ పెట్టి ఆవిరి ద్వారా సార తీస్తామని చెపుతున్నారు. ఒక్క ఇప్ప పువ్వులేమిటి ఇప్ప చెట్టు ఆకులు, కాయలు, పువ్వులు, బెరడు అన్నీ మాకు పంచ ప్రాణాలే అని.. మమ్మల్ని కాపాడుకుంటున్న దైవం ఈ ఇప్ప చెట్టు అని చెపుతున్నారు ఆదివాసీలు. అందుకే మేము నివాసముండే అటవీ ప్రాంత సమీపాల్లో చుట్టూ ఇప్పచెట్లు ఉండేలా చూసుకుని వసతి ఏర్పాటు చేసుకుంటామని చెపుతున్నారు. నిపుణులు సైతం ఎండ బెట్టిన ఇప్ప పూలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజలవణాలు, పీచు పదార్థాలు, క్యాల్సియం, పాస్పరస్, కెరోటిన్, విటమిన్ సి, సక్లోజ్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెపుతున్నారు. తెలంగాణా ప్రభుత్వం ప్రొత్సహాకాలు అందిస్తే స్వచ్ఛమైన ఇప్ప సారాను తయారు చేస్తాం అంటున్నారు. సారానే కాదు ఇప్పపూలతో నాన్ ఆల్కహాలిక్ బేవరేజెస్, మిక్సిడ్ ఫ్రూట్ జామ్, జెల్లీ వంటి ప్రాచుర్యం ఉన్న ఆహార పదార్థాలను తయారు చేస్తామంటున్నారు ఆదివాసీ ఆహరం అందిస్తున్న జాజుభాయి.

ఒక ఇప్ప పువ్వే కాదు ఇప్ప చెట్టు వేరు నుండి చిట్ట చివరి కొమ్మ వరకు అంతా ఔషదాల బాండగారమే. ఇక అసలు చర్చలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇప్ప సారాను మళ్లీ తీసుకురావాలన్న చర్చ అసెంబ్లీ సాక్షిగా తెర పైకి వచ్చింది. ఈ ఇప్ప పూలతో చేసిన సారాను తాగితే వందేళ్లు గ్యారంటీ అంటూ జడ్చర్ల ఎమ్మెల్యే మాట్లాడటం హాట్ టాపిక్ గా మారింది. అయితే ఆ ఎమ్మెల్యే చెప్పింది నిజమే మా తాతల కాలం నుండి ఇప్పటికి ఇప్ప సారా తాగుతున్నాం.. పుట్టుక నుండి చావు వరకు మంచికి చెడుకు ఇప్ప సారా ఉండాల్సిందే అంటున్నారు ఆదివాసీలు. తరతరాలుగా పాటిస్తున్న సంప్రదాయం అంటున్నారు. ఎండిన ఇప్ప పూల నుండి సారా ను తయారు చేస్తామని.. ఇప్ప పూలను రోజు వారి ఆహారంగా కూడా తీసుకుంటామని చెపుతున్నారు. సారా తయారీలో ఒకటన్ను ఇప్పపూల నుండి 405 లీటర్ల సారా తయారవుతుందని చెప్తున్నారు ఆదివాసి బిడ్డలు.

ఒక ఇప్ప పువ్వే కాదు ఇప్ప చెట్టు వేరు నుండి చిట్ట చివరి కొమ్మ వరకు అంతా ఔషదాల బాండగారమే. ఇక అసలు చర్చలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇప్ప సారాను మళ్లీ తీసుకురావాలన్న చర్చ అసెంబ్లీ సాక్షిగా తెర పైకి వచ్చింది. ఈ ఇప్ప పూలతో చేసిన సారాను తాగితే వందేళ్లు గ్యారంటీ అంటూ జడ్చర్ల ఎమ్మెల్యే మాట్లాడటం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఆ ఎమ్మెల్యే చెప్పింది నిజమే మా తాతల కాలం నుండి ఇప్పటికి ఇప్ప సారా తాగుతున్నాం.. పుట్టుక నుండి చావు వరకు మంచికిచెడుకు ఇప్ప సారాఉండాల్సిందే అంటు న్నారు ఆదివాసీలు. తరతరాలుగా పాటిస్తున్న సంప్రదాయం అంటు న్నారు. ఎండిన ఇప్ప పూల నుండి సారా ను తయారు చేస్తామని.. ఇప్ప పూలను రోజు వారి ఆహారంగా కూడా తీసుకుంటామని చెపుతున్నారు. సారా తయారీలో ఒకటన్ను ఇప్పపూల నుండి 405 లీటర్ల సారా తయారవుతుందని చెప్తున్నారు ఆదివాసి బిడ్డలు.

ఇప్ప పూలతో ఆదివాసీ గిరిజనులు వివిధ రకాల రుచికరమైన నిల్వ ఉండే ఆహారపదార్థాలను తయారు చేసుకుని ఏడాది పొడవునా ఆహారంగా తీసుకుంటారు. ఇప్ప కుడుములు, ఇప్ప జొన్న రొట్టె, ఇప్ప పూల గోంగూర, ఇప్ప పూల మసాల, ఇప్ప సత్తు పిండి, ఇప్ప లడ్డూలు, ఇప్ప జంతికలు, ఇప్ప లడ్డూలు, ఇప్ప మురుకులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమింటి గిరిజనులకు సర్వం ఇప్ప పువ్వే. ఈ పూలతో చేసే వంటల రుచి ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ కావాలంటూ వెంటపడటం పక్కా. అంత పసందుగా ఉంటాయి. ఇక ఇప్ప విత్తనాల నుండి తీసిన నూనెను సబ్బులు, కొవ్వొత్తుల తయారీకి వినియోగించటంతో పాటు కీళ్ళనొప్పులు, చర్మరక్షణ కు కూడా వినియోగిస్తున్నారు ఆదివాసీలు. అందుకే అడవి బిడ్డలకు కల్ప తరువు ఈ ఇప్ప చెట్టు.

ఇప్ప పూలతో ఆదివాసీ గిరిజనులు వివిధ రకాల రుచికరమైన నిల్వ ఉండే ఆహారపదార్థాలను తయారు చేసుకుని ఏడాది పొడవునా ఆహారంగా తీసుకుంటారు. ఇప్ప కుడుములు, ఇప్ప జొన్న రొట్టె, ఇప్ప పూల గోంగూర, ఇప్ప పూల మసాల, ఇప్ప సత్తు పిండి, ఇప్ప లడ్డూలు, ఇప్ప జంతికలు, ఇప్ప లడ్డూలు, ఇప్ప మురుకులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమింటి గిరిజనులకు సర్వం ఇప్ప పువ్వే. ఈ పూలతో చేసే వంటల రుచి ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ కావాలంటూ వెంటపడటం పక్కా. అంత పసందుగా ఉంటాయి. ఇక ఇప్ప విత్తనాల నుండి తీసిన నూనెను సబ్బులు, కొవ్వొత్తుల తయారీకి వినియోగించటంతో పాటు కీళ్ళనొప్పులు, చర్మరక్షణ కు కూడా వినియోగిస్తున్నారు ఆదివాసీలు. అందుకే అడవి బిడ్డలకు కల్ప తరువు ఈ ఇప్ప చెట్టు.

అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు ఇప్పచెట్టు వారి పాలిట వరంగా చెప్పాలి. వారి జీవన సంస్కృతిలో ఈ చెట్టు ఓ భాగమై పోయింది. కొండ ప్రాంతాల్లో విరివిగా పెరిగే ఈ చెట్లు అడవి బిడ్డలకు ఆదరవుగా మారాయి. ఇప్ప చెట్టును నమ్ముకుని పువ్వులు అమ్ముకుంటూ గిరిజన కుటుంబాలు కాలం వెళ్ళదీస్తున్నాయి. వందల సంవత్సరాల కాలం నుండి ఇప్ప చెట్టు గిరిజనుల పాలిట కల్పవల్లిగా మారింది. రాజ్ గోండ్, కొలాం, ప్రధాన్, చెంచు, లంబాడా తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం ఆనవాయితీగా ఆచరిస్తున్నారు. ఆదివాసీల జీవన సంస్కృతిలో ఇప్ప చెట్టు ఓ భాగం. ఆదిమ జాతి పుట్టుక నుండి తరతరాలుగా వారిని కాపాడుతూ వస్తోంది ఈ ఇప్ప చెట్టు. రాజ్ గోండ్, మెస్రం, కోయ, కొలాం, ప్రధాన్, నాయక్ పోడ్ తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం శతాబ్దాల నుండి ఆనవాయితీగా వస్తోంది. ఒక్కో ఇప్ప చెట్టు 20 నుండి 25 అడుగుల ఎత్తుకు పెరుగుతుంది. ఏడాదికి ఒక్కో ఇప్ప చెట్టు 80 కేజీల కు పైగా ఇప్ప విత్తనాలను దిగుబడి గా ఇస్తుంది. అదే పూలైతే 150 కిలోల వరకు ఒక్కో చెట్టు నుండి అందిస్తుంది. ఈ ఇప్పపూల సువాసన అడవంతా అల్లుకుని మత్తుగా గమ్మత్తుగా రారామ్మని ఆహ్వానిస్తుంది. వీటి పండ్లు కోలాకారంగా లేత ఆకు పచ్చ రంగులో మెరుస్తూ ఉంటాయి. లేత పసుపు వర్ణం కలిగిన విత్తనాలు తెల్లటి గుజ్జును కలిగి ఉంటాయి. ఒక్కొక్క పండులో రెండు నుండి నాలుగు వరకు విత్తనాలుంటాయి. వేసవి మొదలైందంటే చాలు ఈ విత్తనాలు దర్శనమిస్తాయి.

అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు ఇప్పచెట్టు వారి పాలిట వరంగా చెప్పాలి. వారి జీవన సంస్కృతిలో ఈ చెట్టు ఓ భాగమై పోయింది. కొండ ప్రాంతాల్లో విరివిగా పెరిగే ఈ చెట్లు అడవి బిడ్డలకు ఆదరవుగా మారాయి. ఇప్ప చెట్టును నమ్ముకుని పువ్వులు అమ్ముకుంటూ గిరిజన కుటుంబాలు కాలం వెళ్ళదీస్తున్నాయి. వందల సంవత్సరాల కాలం నుండి ఇప్ప చెట్టు గిరిజనుల పాలిట కల్పవల్లిగా మారింది. రాజ్ గోండ్, కొలాం, ప్రధాన్, చెంచు, లంబాడా తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం ఆనవాయితీగా ఆచరిస్తున్నారు. ఆదివాసీల జీవన సంస్కృతిలో ఇప్ప చెట్టు ఓ భాగం. ఆదిమ జాతి పుట్టుక నుండి తరతరాలుగా వారిని కాపాడుతూ వస్తోంది ఈ ఇప్ప చెట్టు. రాజ్ గోండ్, మెస్రం, కోయ, కొలాం, ప్రధాన్, నాయక్ పోడ్ తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం శతాబ్దాల నుండి ఆనవాయితీగా వస్తోంది. ఒక్కో ఇప్ప చెట్టు 20 నుండి 25 అడుగుల ఎత్తుకు పెరుగుతుంది. ఏడాదికి ఒక్కో ఇప్ప చెట్టు 80 కేజీల కు పైగా ఇప్ప విత్తనాలను దిగుబడి గా ఇస్తుంది. అదే పూలైతే 150 కిలోల వరకు ఒక్కో చెట్టు నుండి అందిస్తుంది. ఈ ఇప్పపూల సువాసన అడవంతా అల్లుకుని మత్తుగా గమ్మత్తుగా రారామ్మని ఆహ్వానిస్తుంది. వీటి పండ్లు కోలాకారంగా లేత ఆకు పచ్చ రంగులో మెరుస్తూ ఉంటాయి. లేత పసుపు వర్ణం కలిగిన విత్తనాలు తెల్లటి గుజ్జును కలిగి ఉంటాయి. ఒక్కొక్క పండులో రెండు నుండి నాలుగు వరకు విత్తనాలుంటాయి. వేసవి మొదలైందంటే చాలు ఈ విత్తనాలు దర్శనమిస్తాయి.

## పొరపాటున తలుపు తెరిచి వెళ్లిన మహిళ..

# వచ్చేవరకు కాపలాగా మారిన డెలివరీ బాయ్

**పొరపాటున ఇంటి తలుపు తెరిచి వెళ్లిన ముంబై మహిళ**
**పార్శిల్ ఇవ్వడానికి వచ్చి ఇంటికి కాపలా కాసిన డెలివరీ ఏజెంట్**
**మహిళ తిరిగి వచ్చేవరకు అక్కడే వేచి చూసిన అమ్జద్**
**డెలివరీ ఏజెంట్ నిజాయితీపై నెటిజన్ల ప్రశంసలు**

ముంబై: ముంబైలో ఓ డెలివరీ ఏజెంట్ చూపిన నిజాయతీ, దయ ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటోంది. పొరపాటున ఇంటి ప్రధాన ద్వారం తెరిచి ఉంచి బయటకు వెళ్లిన ఓ మహిళకు, ఆమె ఇల్లు సురక్షితంగా ఉండేలా అతడు అండగా నిలిచాడు. ఆందోళన కలిగించాల్సిన ఈ సంఘటన, ఒక ఊహించని మంచి అనుభవంగా మారింది. దివ్య ఉన్ని అనే మహిళ తన ఇంటి నుంచి బయటకు వెళ్తూ పొరపాటున మెయిన్ డోర్ తెరిచే ఉంచారు. ఆమె పార్శిల్ ఇవ్వడానికి వచ్చిన డెలివరీ ఏజెంట్ ఈ విషయాన్ని గమనించాడు. వెంటనే ఆమెకు ఫోన్ చేసి "మీ ఇంటి తలుపు తెరిచి ఉంది, ప్యాకేజీని లోపల పెడుతున్నాను" అని చెప్పాడు. అయితే, కేవలం పార్శిల్ ఇచ్చి వెళ్లకుండా దివ్య తిరిగి వచ్చేవరకు అక్కడే ఉండి ఇంటికి కాపలా కాశాడు. దివ్య ఇంటికి తిరిగి రాగా, తలుపు పూర్తిగా తెరిచి ఉండటం, బయట అమ్జద్ అనే ఆ డెలివరీ ఏజెంట్ నిలబడి ఉండటం గమనించారు. ఈ ఘటనను ఆమె వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తన ఇంటిని కాపాడినందుకు ఆమె అతనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో డెలివరీ ఏజెంట్ అమ్జద్ నిజాయతీని నెటిజన్లు పెద్ద ఎత్తున ప్రశంసిస్తున్నారు. ఇలాంటి నిజాయతీకి గుర్తింపు దక్కాలని, అతడికి టిప్ రూపంలో కృతజ్ఞత చూపాలని కొందరు కామెంట్లు చేశారు. వేగవంతమైన నగర జీవితంలో ఇలాంటి బాధ్యతాయుతమైన సంఘటనలు చాలా అరుదని మరికొందరు పేర్కొన్నారు. ఈ మంచి విషయాన్ని పంచుకున్నందుకు దివ్యను కూడా పలువురు అభినందించారు




## ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలి : క్రాంతి రేఖ



జై నూర్, ఏప్రిల్ 29 : ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఎస్‌బీఐ బ్యాంక్ ఎఫ్ఐడీడీ క్రాంతి రేఖ అన్నారు. కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో పీఎంజేజేవీవై చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. సంవత్సరానికి 400 రూపాయలు ఇన్సూరెన్స్ రూపంలో చెల్లించినట్ల యితే కుటుంబంలో ఉన్న ప్రమాదవశాత్తుక కుటుంబంలో ఎవరికైనా ప్రమాదం జరిగే ఆసరాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కిరణ్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్, సీఎఫ్ఎల్ సిబ్బంది పెందూర్ జంగు, కద్దల చంద్రశేఖర్, ఆర్క వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేమే లేకపోతే మీరు ఫ్రెంచ్ మాట్లాడిల్సి వచ్చేది

### ట్రంప్‌కు బిట్రన్ రాజు ఛార్లెస్ చురకలు

వాషింగ్టన్, ఏప్రిల్29 : బ్రిటిష్ వారు లేకపోతే అమెరికా ప్రజలు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేదంటూ బ్రిటన్ రాజు ఛార్లెస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ చురకలు అంటించారు. మంగళవారం రాత్రి అధ్యక్ష కార్యాలయంలో జరిగిన స్టేట్ డిన్నర్‌లో ఆయన సరదాగా మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా సహాయం చేయకపోతే యూరోపియన్ దేశాల ప్రజలు జర్మన్, జపనీస్ మాట్లాడేవారని ట్రంప్ గతంలో అన్న మాటలను బ్రిటన్ రాజు గుర్తుచేశారు. 'అధ్యక్షా.. అమెరికా లేకపోతే యూరోపియన్ దేశాలు జర్మన్ మాట్లాడేవని మీరు ఇటీవల వ్యాఖ్యానించారు. నేనేం చెబుతున్నానంటే ఒకవేళ మేము లేకపోతే, మీరు ఫ్రెంచ్ మాట్లాడేవారు' అని చార్లెస్ చమత్కరించారు. 250 ఏళ్ల క్రితం అమెరికాకు స్వాతంత్ర్యం రాకముందు.. ఈ దేశంపై పట్టు కోసం బ్రిటన్, ఫ్రాన్స్ చేసిన ప్రయత్నం గురించి ఆయన ప్రస్తావించారు. లండన్–వాషింగ్టన్ మధ్య ఉన్న ప్రత్యేక సంబంధాన్ని కొనియాడారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. స్టేట్ డిన్నర్‌లో అద్భుతమైన ప్రసంగం చేసినందుకు బ్రిటన్ రాజును అభినందించారు. ఇరాన్‌తో యుద్ధం విషయంలో తమకు మద్దతిచ్చేందుకు ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ ముందుకు రాకపోవడాన్ని విమర్శించారు.

## దుర్గ ఆలయం మహిళల బాత్ రూమ్ యువకుడి చొరబాటు

### చితకబాదిన సెక్యూరిటీ సిబ్బంది

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ఒ యువకుడు మహిళల బాత్రూంలోకి చొరపడ్డాడు. హోమండపంలోని 6వ అంతస్థులో మహిళల బాత్రూంలోకి చొరపడి ఫోన్లో మహిళలు స్నానం చేసే దృశ్యాలు నరేష్(20) రికార్డు చేసాడు. ఇది గమనించిన మహిళలు కేకలు వేసారు. మహిళా సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని.. నరేష్ని పట్టుకుని చితకబాదారు. పోలీసులు అతడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. నరేష్ విజయవాడ లోని చిట్టినగర్ ప్రాంతంలో నివాసం ఉంటాడని గుర్తించారు.

# భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !



రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యా యని, నీటి ఒత్తిడి కూడా ఎన్టీఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనేముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మహ్య పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

## అక్కడ 100 శాతం ముస్లిం ఓటర్లు..
## గెలిచింది మాత్రం
## హిందూ అభ్యర్థి!

- గోద్రా ఎన్నికల్లో అనూహ్య ఫలితం
- 100శాతం ముస్లిం ఓటర్లున్న వార్డులో హిందూ అభ్యర్థి గెలుపు
- వ్యక్తిత్వం, అభివృద్ధిపై నమ్మకంతోనే ఓటు
- మతసామరస్యానికి గొప్ప ఉదాహరణ



గోద్రా : గుజరాత్ లోని గోద్రా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక అరుదైన ఘటన చోటు చేసుకుంది. 100 శాతం ముస్లిం ఓటర్లు ఉన్న ఏడో వార్డులో అపేక్షాబెన్ నైనేష్ భాయ్ సోనీ అనే హిందూ మహిళ విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

అభివృద్ధికే పట్టం కట్టిన ఓటర్లు: సాధారణంగా మతపరమైన సమీకరణాలు బలంగా ఉండే గోద్రా వంటి ప్రాంతంలో ఈ ఫలితం ఒక పెద్ద మార్పునకు సంకేతంగా నిలిచింది. ఓటర్లు మతాన్ని కాకుండా, అభ్యర్థి వ్యక్తిత్వం, వార్డు అభివృద్ధిపై ఉన్న నమ్మకంతోనే ఆమెకు ఓటు వేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె గెలుపు అనంతరం ముస్లిం మహిళలు, యువకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం అక్కడ కనిపించిన మరో విశేషం.

మత సామరస్యానికి నిదర్శనం: ఈ విజయం మతసామరస్యానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రాజకీయ పార్టీలు సృష్టించే విభజన రేఖల కంటే ప్రజా సేవకే ప్రాధాన్యం ఇస్తారని ఈ తీర్పు నిరూపించింది. గతంలోనూ ఇక్కడ హిందూ–ముస్లింల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ ఎన్నికల ఫలితాల్లో ఇలాంటి మార్పు రావడం చర్చనీయాంశంగా మారింది.

# కొత్త లుక్ లో జగన్



విజయవాడ, : వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు బయలుదేరారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు ఆయనకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం అనుమతిని ఇచ్చింది. వాస్తవానికి ఈనెల 20వ తేదీ నుంచే పర్యటన ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఐదు రోజులు ఆలస్యంగా.. బెంగళూరు విమానాశ్రయం నుంచి విదేశాలకు ప్రయాణమయ్యారు. కోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ప్రకారం మే 15వ తేదీ వరకు ఆయన యూరప్‌లో గడపనున్నారు.ఈ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి డ్రెస్సింగ్ స్టైల్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఏపీలో రాజకీయ కార్యక్రమాల్లో ఉన్నప్పుడు వైట్ షర్ట్, ఖాకీ లేదా గోధుమ రంగు ప్యాంటు, సాధారణ చెప్పులతో అత్యంత నిరాడంబరంగా కనిపించే జగన్.. ఈసారి ట్రెండీ లుక్‌లో దర్శనమిచ్చారు. బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఆయన జీన్ షర్ట్, జీన్ ప్యాంట్, షూస్, ఖరీదైన వాచీ ధరించి కనిపించారు. ఎయిర్‌పోర్టులోని ప్రయాణికులు, అభిమానులు జగన్ సరికొత్త అవతారాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు, వీడియోలు తీసేందుకు పోటీ పడ్డారు. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.జగన్ ఇలా కొత్త లుక్‌లో కనిపించటం ఇదే మొదటిసారి కాదని.. ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ తన లుక్‌లో మార్పులు చూపిస్తుంటారని అభిమానులు చర్చించుకుంటున్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా విదేశీ పర్యటనలకు వెళ్లే సమయంలో సూట్, షూ ధరించి స్టైలిష్‌గా కనిపించేవారని.. జగన్ ఇప్పుడు తన తండ్రి బాటనే అనుసరిస్తున్నారని వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడూ సీరియస్‌గా కనిపించే తమ నాయకుడు.. ఇలా రిలాక్స్‌డ్ మూడ్‌లో కనిపించడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మే 15 వరకు సాగే ఈ వ్యక్తిగత పర్యటనలో ఆయన కుటుంబ సభ్యులతో సమయం గడపనున్నారు. పర్యటన ముగిసిన వెంటనే ఆయన తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి చేరుకుంటారు. ఆ తర్వాత మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నం కానున్నట్లు వైసీపీ శ్రేణులు వెల్లడిస్తున్నాయి.ఈసారి ఆయన పర్యటన కంటే, ఆయన వేసుకున్న బ్లూ డెనిమ్ డ్రెస్సుపై వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న హడావుడే ఇప్పుడు నెటిజన్లకు పెద్ద వినోదంగా మారింది. బెంగళూరు విమానాశ్రయంలో దిగిన ఆ ఫోటోలను పట్టుకుని, కూల్ లుక్ , స్టైలిష్ సీఎం అంటూ ఎలివేషన్లు ఇస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఎంత కష్టపడి ఆ లుక్‌ని కొత్తగా ప్రొజెక్ట్ చేద్దామని చూస్తున్నా.. షార్ప్ ఐ ఉన్న నెటిజన్లు మాత్రం అసలు గుట్టు కనిపెట్టేశారు. జగన్ రెడ్డి వేసుకున్న ఆ డెనిమ్ షర్ట్, ప్యాంటు కొత్తవేమీ కావు. సరిగ్గా గత ఏడాది లండన్ టూర్ వెళ్లినప్పుడు కూడా ఆయన ఇవే బట్టల్లో దర్శనమిచ్చారు. పాత ఫోటోలను తీసి పక్కన పెడితే, డ్రెస్సింగ్ స్టైల్ లో ఇసుమంతైనా మార్పు లేదని తేలిపోయింది. బహుశా ఆయనకు ఆ బ్రాండ్ మీద ఉన్న మక్కువో లేక సింప్లిసిటీ అనిపించుకోవాలనే తాపత్రయమో కానీ, కొత్తగా ఏదో జరిగిపోయిందని బిల్డప్ ఇవ్వడం మాత్రం అతిగా అనిపిస్తోంది.గతంలో సంక్షేమ పథకాలు, బటన్ నొక్కుడు గురించి గప్పాలు కొట్టుకునేవారు. ఇప్పుడు చెప్పడానికి అవేమీ లేకపోవడంతో, చివరకు తమ నాయకుడి ఇటాలియన్ బ్రాండ్ షూలు, పాత డెనిమ్ డ్రెస్సుల మీద కూడా విశ్లేషణలు చేయాల్సి వస్తోంది. మా నాయకుడు బ్లూ డ్రెస్సులో అదిరిపోయాడు అని పోస్టులు పెట్టడం చూస్తుంటే, వైసీపీ దగ్గర అసలు రాజకీయ అజెండా ఖాళీ అయిపోయిందని, అందుకే ఇలాంటి డ్రెస్సింగ్ ఎలివేషన్ల మీద ఆధారపడుతున్నారని విశ్లేషకులు సెటైర్లు వేస్తున్నారు.

# విజయసాయిరెడ్డి వ్యూహం ఏమిటీ



విజయవాడ, : నో పాలిటిక్స్..ఓన్లీ అగ్రికల్చర్ అన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి..పొలిటికల్ రీఎంట్రీపై ఔట్ రైట్ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. జులై నెలలో మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించారు. ఏపీ పాలిటిక్స్‌లో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన రాజకీయంగా ఆసక్తి పెంచుతోంది. అయితే ఇన్నాళ్లు వైసీపీ, జగన్ కోసమే సాయిరెడ్డి ఆరాటమంటూ టీడీపీ నేతలు విమర్శించుకుంటూ వచ్చారు. చంద్రబాబు డైరెక్షన్‌లో..బీజేపీ లైన్‌లో సాయిరెడ్డి గేమ్ ఆడుతున్నారంటూ వైసీపీ అటాక్ చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఆ ఇద్దరి విమర్శలకు చెక్ పెట్టేలా సాయిరెడ్డి కొత్త పార్టీ ప్రకటన చేసినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. అయితే సాయిరెడ్డి పార్టీ ప్రకటన వెనక అసలేం జరుగుతోంది? ఆయన చెప్తున్నట్లుగా ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉందా.? అనేది హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో కూటమి వర్సెస్ వైసీపీ నెక్ట్స్ లెవల్ పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉందంటూ..అటు వైసీపీ..ఇటు సీఎం చంద్రబాబు టార్గెట్‌గా సాయిరెడ్డి కామెంట్స్ చేయడం ఆసక్తికరంగా మారింది. ఒకవేళ సొంత కుంపటి పెట్టినా విజయసాయిరెడ్డి పార్టీని నడపగలరా.? ఆయన రాజకీయ లక్ష్యమేంటి.? ఏపీ పాలిటిక్స్‌లో సాయిరెడ్డి టార్గెట్ ఎవరినేది పొలిటికల్ ఇంట్రెస్టింగ్ ఎనాలిసిస్ అయిపోయింది.మరోవైపు సాయిరెడ్డి పార్టీ పెడతానంటూ ప్రకటన చేసిన సందర్భం కూడా సమ్‌థింగ్ డిఫరెంట్. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన ఇంట్లో సోదాలు చేశారు. ఈడీ రైడ్స్ అయిపోయాక సాయిరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి పొలిటికల్ రీఎంట్రీపై క్లియర్ కట్ క్లారిటీ ఇవ్వడం వెనుక ఫ్రస్ట్రేషన్ ఉందా అన్న డిస్కషన్ నడుస్తోంది. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి అప్రూవర్‌గా మారారు. కీలక నిందితులు, వారి వ్యవహారాలన్నింటిపై సాయిరెడ్డే సిట్, ఈడీ అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు బయట టాక్ ఉంది. అయితే ఇక్కడే సాయిరెడ్డి హర్ట్ అయి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.తాను అప్రూవర్‌గా మారి..జగన్ కోటరీని టార్గెట్ చేస్తున్నా..తన ఇంట్లో ఈడీ సోదాలు చేయడం సాయిరెడ్డిలో ఫ్రస్ట్రేషన్‌కు దారి తీయొచ్చన్న టాక్ నడుస్తోంది. ఇందులో భాగంగానే ఈడీ రైడ్స్ అయిపోగానే పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేసి ఉంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ సారి అటు వైసీపీకి, ఇటు చంద్రబాబు సరిసమానంగా ఇచ్చిపడేశారాయన. ఏపీలో వైసీపీ పని అయిపోయిదన్న సాయిరెడ్డి..టీడీపీకి ప్రజలు మళ్లీ అవకాశం ఇవ్వరంటున్నారు. ఇంకోవైపు చంద్రబాబు అవినీతి అంటూనే..ఏపీలో పొలిటికల్ వాక్యూమ్ ఉంది..తాను పార్టీ పెడతానంటున్నారు. ఇంతకు విజయసాయిరెడ్డి కాన్ఫిడెన్స్ ఏంటి? ఆయన పార్టీ పెట్టడం పక్కానా? రాజకీయ పార్టీ పెట్టి నెట్టుకురాగలరా? అనేది కాలమే నిర్ణయించాలి.

# అడ్మిషన్ల కొరకు.. ప్రైవేట్ స్కూళ్ల తంటాలు

మంథని : మీ పిల్లలను మా స్కూల్‌కు పంపించండి... హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో అందిస్తున్న ఐఐటీ తరహా కార్పొరేట్ విద్యను ఇప్పుడు మంథనిలోనే అందిస్తున్నాం. ముందస్తు అడ్మిషన్లకు రాయితీలు ఉంటాయి అంటూ ప్రచారం చేస్తూ మండలంలోని గ్రామాల్లో మండుటెండలో ఇంటింటికి తిరుగుతున్నారు పలువురు ప్రైవేట్ స్కూళ్ల ఉపాధ్యాయులు. ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించగానే, కొత్త అడ్మిషన్ల కోసం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు రంగంలోకి దిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటికి వెళ్లి, మీ అబ్బాయి, అమ్మాయిని మా స్కూల్‌లో చేర్పించండి అంటూ తల్లిదండ్రులను వివిధ రకాలుగా ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. స్కూల్‌లో పని చేస్తున్న టీచర్లకు అడ్మిషన్లు తీసుకువస్తే కమిషన్లతో జీతాలు పెంచుతామని, లేకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఒకే ఇంటి నుంచి ముగ్గురు విద్యార్థులు ఉంటే, ఒకరికి ఫ్రీ అడ్మిషన్ ఇస్తామని కూడా ఆఫర్లు ఇస్తున్నారు. దీంతో మంథనిలో కొన్ని ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు కూడా ప్రైవేట్ స్కూళ్లను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు విద్యార్థి సంఘాల నుంచి వస్తున్నాయి. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు దోపిడీ లక్ష్యంగా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల పై విద్యార్థి, ప్రజా సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

సమ్మర్ క్యాంపుల పేరిట అడ్మిషన్ల వేట..: సమ్మర్ క్యాంపుల పేరిట అడ్మిషన్ల సంఖ్య పెంచేందుకు పలు ప్రైవేట్ పాఠశాలలు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నాయి. స్కాలర్‌షిప్ టెస్ట్‌లు, స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల పేరుతో సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నాయి. అయితే కొన్ని స్కూళ్లలో అర్హతలేని, ట్రైనింగ్ లేని వ్యక్తుల చేత బోధన జరుగుతోందని, విద్యార్థులకు కనీస సదుపాయాలు కూడా లేవని, నాణ్యమైన విద్య అందించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఫీజుల నియంత్రణ కమిటీలు లేకపోవడం, ఇతర సమస్యలను విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థి, ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తనిఖీలు జరిగినప్పటికీ ప్రైవేట్ స్కూళ్ల తీరు మారడం లేదని ఆరోపణలు కొనసాగుతున్నాయి.

కార్పొరేట్ స్థాయి విద్య దిశగా ప్రభుత్వ చర్యలు..: పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే ఫ్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించి, చిన్నారులకు పోషకాహారం అందించేందుకు "తొలి ముద్ద" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా చర్యలు తీసుకుంటోంది. అయితే ఈ నేపథ్యంలో, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తమ అడ్మిషన్లను పెంచుకునేందుకు వినూత్న పద్ధతులు అవలంబిస్తూ ముందుకు వస్తున్నాయి.

# తిరుపతికి తగ్గిన విమాన ప్రయాణాలు

### విమాన ధరలతో ప్రయాణజకులక వెనకడుగు
### భక్తులు తగ్గడంతో శ్రీవాణి టిక్కెట్లపై ప్రభావం




తిరుపతి,ఏప్రిల్29 : విమాన ప్రయాణ ధరలు తిరులమ భక్తులపై పడింది. గల్ఫ్ యుద్ధంతో భారీగా పెరిగిన విమాన ధరల కారణంగా తిరుపతికి వచ్చే విమాన ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో ఈ ప్రభావం శ్రీవాణి టిక్కెట్లపైనా పడింది. తిరుపతి విమానాశ్రయంలో ఒకటిన్నర నెలలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు జారీ చేసే టికెట్లు మిగిలిపోతున్నాయి. రోజూ 40 శాతానికిపైనే టికెట్లు జారీ చేయకుండానే కౌంటర్‌ను మూసివేయాల్సి వస్తోంది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టీటీడీ రోజూ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా 800, విమానాశ్రయంలో 200 చొప్పున శ్రీవాణి టికెట్లను జారీ చేస్తోంది. ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా ఉదయం తొమ్మిది గంటలకు విడుదల చేసే 800 టికెట్ల కోటా క్షణాల్లో పూర్తవుతుంటే విమానాశ్రయంలో జారీ చేసే 200 టికెట్లలో సగానికిపైగానే మిగిలిపోతున్నాయి. గతంలో రోజూ ఉదయం ఏడు గంటల నుంచి హైదరాబాదు నుంచి తిరుపతికి ఐదు విమాన సర్వీసులు నడిచేవి. ఈక్రమంలో మధ్యాహ్నం 11 గంటలకే 200 టికెట్ల కోటా విక్రయాలు పూర్తయ్యేవి. ఇటీవల యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. విమాన టికెట్ల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రయాణికుల రాకపోకలు చాలావరకు తగ్గిపోయిన క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే కొన్ని విమాన సర్వీసులను రద్దు చేశారు. సాధారణంగా శ్రీవాణి టికెట్లు కలిగిన భక్తులకు అదేరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి దర్శనం కల్పిస్తారు. ఈక్రమంలో రెండు గంటల ముందు అంటే మధ్యాహ్నం రెండు గంటలకు విమానాశ్రయంలోని కౌంటర్‌ను మూసివేస్తున్న క్రమంలో రోజూ 50 నుంచి 100 టికెట్లు మిగిలిపోతున్నాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 22వ తేదీ వరకు పరిశీలిస్తే 4,400 టికెట్లు అందుబాటులో ఉంచితే 2,980 విక్రయం కాగా, 1420 మిగిలిపోయాయి. తాజాగా మంగళవారం కూడా 90 టికెట్లు విక్రయం కాగా, 110 టికెట్లు మిగిలిపోయాయి. మామూలుగానే శ్రీవాణి టికెట్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈక్రమంలో మిగిలిన టికెట్లను ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా కేటాయిస్తే మిగిలిన భక్తులు వినియోగించుకుంటారని, లేదా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు విపరీతమైన ఒత్తిడి నెలకొంటున్న సమయంలో సిఫార్సులపై కేటాయించినా ఈ టికెట్లు వృథా కావనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## పదవ తరగతి ఫలితాలు విడుదల

### జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదు
### రాష్ట్రస్థాయిలో 16వ స్థానం
### జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద



పెద్దపల్లి: ఏప్రిల్,29 (తెలంగాణ వాణి ప్రతినిధి ): పెద్దపల్లి జిల్లాలో 2026 పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.?మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో మొత్తం 7,488 మంది విద్యార్థులు (బాలురు 3674, బాలికలు 3814) హాజరుకాగా, వారిలో 7,316 మంది (బాలురు 3566, బాలికలు 3750) ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 97.70 శాతం ఉత్తీర్ణత నమోదైందని, రాష్ట్ర స్థాయిలో పెద్దపల్లి జిల్లా 16వ స్థానాన్ని కైవసం చేసుకుందని ఆమె వెల్లడించారు.?పదవ తరగతి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, విషయ బోధన ఉపాధ్యాయులకు, పాఠశాల విద్యాశాఖ సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రేషన్ కార్డుల పునః పరిశీలన..!

### ఐటీఆర్ ఫైల్ చేసిన లబ్ధిదారుల్లో ఆందోళన..!
### చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులు, స్వయం ఉపాధి వర్గాల్లో అనిశ్చితి...!




తెలంగాణలో రేషన్ కార్డుల పునఃపరిశీలన ప్రక్రియ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. క్షేత్రస్థాయిలో అధికారులు చేపడుతున్న తనిఖీలు, ఆదాయ ప్రమాణాల ఆధారంగా అర్హతల పరిశీలన, ఇప్పటికే గణనీయ సంఖ్యలో కార్డుల తొలగింపు పరిణామాలు లబ్ధిదారుల్లో ఆసక్తితో పాటు ఆందోళనను కూడా కలిగిస్తున్నాయి. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులు, స్వయం ఉపాధి వర్గాల్లో అనిశ్చితి కనిపిస్తోంది. రేషన్ కార్డు వ్యవస్థ పేద మరియు తక్కువ ఆదాయం గల కుటుంబాలకు ఆహార భద్రతను అందించే కీలక సంక్షేమ పథకం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 లక్షలకుపైగా కార్డులు అమలులో ఉన్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో అర్హతల పునఃపరిశీలన ప్రక్రియ ప్రారంభమవడం సహజంగానే పెద్ద చర్చకు దారితీసింది. ప్రభుత్వం దృష్టిలో ఈ చర్యల ఉద్దేశం సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజంగా అర్హులకే చేరేలా చూడడం. డూప్లికేట్ ఎంట్రీలు, ఆదాయ మార్పులు, అనర్హ కార్డులను గుర్తించడం ద్వారా వ్యవస్థలో పారదర్శకత పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆదాయానికి సంబంధించిన సూచికలుగా ఐటీ రిటర్న్ వంటి ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం.

అయితే, ఐటీ రిటర్న్ దాఖలు చేయడం ఒక్కటే అధిక ఆదాయం ఉన్నదనే సూచిక కాదన్న వాదన వినిపిస్తోంది. బ్యాంకు రుణాలు, ఉద్యోగ అవసరాలు, పన్ను రీఫండ్ వంటి కారణాలతో తక్కువ ఆదాయం గల వ్యక్తులు కూడా రిటర్న్ దాఖలు చేస్తుంటారు. కాబట్టి ఒకే ప్రమాణం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే కొన్ని సందర్భాల్లో నిజమైన అర్హులు జాబితా నుంచి తప్పిపోవచ్చన్న ఆందోళన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిశీలన విధానంపై కూడా కొన్ని ప్రశ్నలు లేవుతున్నాయి. గ్రామ లేదా వార్డు స్థాయిలో అధికారులు డిక్లరేషన్లు తీసుకోవడం, ఆదాయాన్ని అంచనా వేయడం వంటి ప్రక్రియల్లో ప్రాంతానుసారంగా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియ వేగంగా కొనసాగుతుండటంతో ప్రజల్లో అనిశ్చితి పెరిగింది. ఇదే సమయంలో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను కూడా చేపడతామని ప్రకటించింది. పాత కార్డుల పరిశుభ్రీకరణతో పాటు కొత్త అర్హుల చేర్పు---ఈ రెండు ప్రక్రియలు సమాంతరంగా కొనసాగుతున్నాయి. దీనివల్ల వ్యవస్థను సమతుల్యంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని భావించవచ్చు.

సంక్షేమ పథకాల నిర్వహణలో మరో ముఖ్యమైన అంశం ఆర్థిక భారం. సబ్సిడీ వ్యయం పెరుగుతున్న నేపథ్యంలో లీకేజీలను నియంత్రించడం ప్రభుత్వాల ముందున్న ప్రధాన సవాలు. ఈ దృష్టితో అర్హతల పునఃపరిశీలన అవసరమనే అభిప్రాయం కూడా ఉంది. అయితే, ఈ ప్రక్రియలో "ఎక్స్‌క్లూజన్ ఎరర్" అంటే అర్హుల తొలగింపు జరగకూడదన్నది నిపుణుల సూచన. ఇలాంటి సందర్భాల్లో కొన్ని జాగ్రత్తలు అవసరం. కార్డు రద్దు ముందు లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వడం, వివరణకు అవకాశం కల్పించడం, అప్పీల్ వ్యవస్థను అందుబాటులో ఉంచడం వంటి చర్యలు పారదర్శకతను పెంచుతాయి. అదేవిధంగా, అర్హతల నిర్ధారణలో ఆదాయం మాత్రమే కాకుండా జీవన ప్రమాణాలు, ఆస్తులు, సామాజిక పరిస్థితులు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, రేషన్ కార్డు పునఃపరిశీలన ప్రక్రియ ఒక పరిపాలనా అవసరంగా కనిపించినప్పటికీ, దాని అమలు విధానం కీలకం. అనర్హులను గుర్తించడం ఎంత ముఖ్యమో, అర్హులకు నష్టం జరగకుండా చూడడం అంతే ముఖ్యమైనది. పారదర్శకత, స్పష్టత, సమగ్ర పరిశీలన ఈ మూడు అంశాలు సమతుల్యంగా అమలైతేనే ఈ ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది.

## మాక్ సొసైటీ చెట్ల నరికివేత కేసు..

# సర్దుబాటు ప్రయత్నాల నీడలో సంచలనం

### నోటీసుల తర్వాత కొత్త ట్విస్ట్
### "సెటిల్‌మెంట్" యత్నాలపై ఆరోపణలు
### బీఆర్‌ఎస్‌కు చెందిన వ్యక్తిపై బేరసారాల ప్రచారం




పటాన్ చెరు, ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి రిపోర్టర్): మాక్ సొసైటీ పార్క్‌లో చెట్ల తొలగింపు ఘటన కొత్త మలుపులు తిరుగుతూ వివాదాస్పదంగా మారుతోంది. అనుమతి లేకుండా చెట్లు నరికిన ఘటనపై అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ అంశాన్ని సర్దిచేయాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం, రామచంద్ర పురం బీఆర్ఎస్‌కు చెందిన ఓ వ్యక్తి ద్వారా సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది. అదేవిధంగా, ఆ వ్యక్తి "అంతా నేనే చూసుకుంటా" అంటూ సొసైటీ సభ్యులతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. కొంత మంది నాయకుల సహాయంతో అధికారులను సంప్రదించి కేసు నమోదు కాకుండా చూడాలన్న యత్నాలు జరిగాయన్న ప్రచారం కొనసాగుతోంది. ఈ పరిణామాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి హానికరమైన ఇలాంటి ఘటనల్లో ఎలాంటి ఒత్తిడులు లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అయితే, ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడ లేదు. సంబంధిత అధికారుల స్పందనతో పాటు, ఈ వ్యవహారానికి సంబంధించిన వ్యక్తుల వివరణ కూడా వెలువడాల్సి ఉంది. చెట్ల తొలగింపు వివాదం... ఇప్పుడు సర్దుబాటు ఆరోపణల దాకా చేరడం చర్చనీయాంశంగా మారింది.

# మహిళలు.. పిల్లల భద్రత అందరి బాధ్యత

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల: ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల, బాలల భద్రత పై అవగాహన కార్యక్రమలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అశోక్కుమార్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్, ఈగిల్ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా చైల్డ్ సేఫ్టీ, సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 5వ అంశమైన పిల్లల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో పోలీసు సిబ్బంది ప్రత్యక్షంగా వెళ్లి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. గంజాయి సరఫరా, వినియోగంపై ఇప్పటికే పోలీస్ శాఖ కఠిన నిఘా ఉంచిందని, గతంలో గంజాయి కేసుల్లో ఉన్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. డ్రగ్స్ వినియోగించే వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా వారిని సరికొత్త మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.మహిళలు, పిల్లల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

## నిరుపేద వధువుకు సర్పంచ్ చేయూత

### - రూ.5,000 ఆర్థిక సహాయం అందజేత

కారేపల్లి, : పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోలంపల్లి తండాకు చెందిన బానోత్ భీముడు నెలరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుమార్తె బానోతు ఈశ్వరి బాయి వివాహం బుధవారం జరగనుంది. ఈ నేపథ్యంలో స్పందించిన పోలంపల్లి సర్పంచ్, దిశా కమిటీ సభ్యురాలు ధారావతు హేమలత బాలాజీ 'చెల్లెమ్మలకు చేయూత' పథకం క్రింద వధువుకు రూ.5,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు చేయూతనివ్వడం తన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకానికి తోడ్పాటుగా గ్రామస్థాయిలోనూ సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి : కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, ఏప్రిల్ : 28 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) : బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా – చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇలాంటి అనర్థాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, కేసుల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్.డా.జైసింగ్ రాథోడ్, డా. సాధన,ప్రిన్సిపల్ లలిత, ఇతర అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిన ములుగు జిల్లా

-విద్యార్థులు,ఉపాధ్యాయులు,విద్యాశాఖ సిబ్బందికి శుభాకాంక్షలు
-జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ భోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు,ఏప్రిల్29(తెలంగాణ వాణి):పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేయడం సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ భోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఈ విజయానికి కారణమైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి సరైన మార్గ నిర్దేశం చేస్తూ ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారులు,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. జిల్లాలో మొత్తం 3287మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3264మంది ఉత్తీర్ణత సాధించి 99.30 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేయడం సంతోషకరమైన విషయం అని,రానున్న రోజులలో కూడా ఇదే ఫలితాలు పునరావృతం అయ్యేలా ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.జిల్లాలో ఏటూరునాగారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏటూరునాగారం విద్యార్థిని కె. కృష్ణ 589 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు.

## ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల: ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి): జగిత్యాల పట్టణం లోని పోచమ్మవాడలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో మాజీ మంత్రి బి ఆర్ ఎడ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కుర్మ సోదరులు 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి బోనాలు కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జీవాలకు, పంట పొలాలకు, మనపైన ఎల్లమ్మ తల్లి కృప ఉండాలి అన్నారు. మన ప్రాంతంతో పాటు యావత్తు సమాజిన్ని తల్లి చల్లగా చూడాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఆ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు..
## 12వ తరగతి ఫలితాలపై సీబీఎస్ఈ

ఈ సంవత్సరం తొలిసారిగా సీబీఎస్ఈ 12వ తరగతి సమాధాన పత్రాలను డిజిటల్ మూల్యాంకనం చేస్తున్నారు. ఈ క్రమంలో డిజిటల్ మూల్యాంకన ప్రక్రియలో సాంకేతిక లోపం తలెత్తిందని, దాంతో మూల్యాంకనం ఆలస్యమయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. సాంకేతిక లోపం తలెత్తడంతో మూల్యాంకన ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని బోర్డు ఖండించింది. తాము ప్రవేశపెట్టిన ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానంలో మూల్యాంకన ప్రక్రియ సజావుగా జరుగుతోందని సీబీఎస్ఈ స్పష్టం చేసింది. ఈ అంశంపై సీబీఎస్ఈ పరీక్షల కంట్రోలర్ సన్యం భరద్వాజ్ పీటీఐతో మాట్లాడారు. మే మూడో వారం నాటికి ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన విధానంలో సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతూ వచ్చిన మీడియా కథనం వాస్తవదూరంగా ఉందన్నారు. ఎవాల్యుయేషన్ ప్రక్రియ గతంలో కన్నా అద్భుతంగా జరుగుతోందని తెలిపారు.

# మొన్న చిరు.. నేడు నాగ్.. సెట్ అయ్యేనా



టెక్నాలజీని ఫిల్మ్ ఇండస్ట్రీ చాలా బాగా వాడుకొంటుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఏఐ టెక్నాలజీ ద్వారా కొత్త ప్రపంచాన్నే చూపిస్తున్నారు దర్శకులు. ముఖ్యంగా ఇప్పుడు వయసైన హీరోలను వారి యుక్త వయస్సులో ఉన్నట్లు చూపించడం ట్రెండ్ గా మారింది. ఆచార్య చిత్రంలో చిరంజీవిని టెక్నాలజీ ఉపయోగించి యంగ్ లుక్ లో చూపించారు డైరెక్టర్ కొరటాల శివ. రిస్క్ చేసినా చిరుకు ఫలితం దక్కలేదు.

అప్పుడు చిన్న చిన్న మిస్టేక్స్ చేయడం వలన చిరు లుక్ ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. కానీ, ఏఐ వచ్చాక వింటేజ్‌లుక్ ని క్రియేట్ చేయడం ఈజీగా మారింది. అందుకు ఉదాహరణే కూలీ. ఈ సినిమాలో రజనీకాంత్ ను యంగ్ లుక్ చూపించి లోకేష్ కనగరాజ్ సక్సెస్ అయ్యారు. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా రజనీ యంగ్ లుక్ కి మాత్రం మంచి ఆదరణ లభించింది. ఇక ఇప్పుడు ఈ యంగ్ లుక్ ని అక్కినేని నాగార్జున కూడా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అక్కినేని నాగార్జున వందవ సినిమా కింగ్ 100. తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంలో టబు హీరోయిన్ గా నటిస్తోన్నారు. ఎలాంటి హడావిడి లేకుండా ఈ సినిమా షూటింగ్ ని జరుపుకొంటుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఒక వార్త ప్రేక్షకుల్లో ఎక్కువ ఆసక్తిని రేకెత్తిస్తోంది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ చిత్రంలో నాగ్ ని పాతికేళ్ళ కుర్రాడిగా చూపించనున్నారట.

ఏఐ టెక్నాలజీని ఉపయోగించి నాగ్ వింటేజ్ లుక్ ని క్రియేట్ చేయనున్నట్లు తెలుస్తోంది. పాతికేళ్ళ క్రితం అంటే శివ సమయంలో నాగ్ ఎలా ఉండేవారో.. అలా కనిపించబోతున్నారట. ఆచార్య సమయంలో ఇలా చేయడానికి ఖర్చు ఎక్కువ అయినా.. ఇప్పుడు మాత్రం పెద్దగా ఖర్చు కూడా లేకపోవడంతో నాగ్ సైతం ఓకే అన్నారని టాక్. ఇదే కనుక నిజమైతే మన్మథుడు వింటేజ్ లుక్ చూడడానికి అయినా ఫ్యాన్స్ థియేటర్స్ కి పరుగులు తీస్తారని అక్కినేని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మరి పాతికేళ్ల కుర్రాడిగా నాగ్ అభిమానులను మెప్పిస్తారా.. ? లేదా అనేది చూడాలి.

# సినిమా

## 'ఖల్‌నాయక్ రిటర్న్స్'లో ఐటెం సాంగ్



సంజయ్‌దత్ నటించిన కల్ట్‌క్లాసిక్ 'ఖల్ నాయక్' చిత్రానికి ఇటీవలే సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఖల్ నాయక్ రిటర్న్స్' పేరుతో ఇది తెరకెక్కనుంది. 'ఖల్ నాయక్'లోని 'చోళీ కే పీచే క్యా హై' పాట అప్పట్లో అత్యంత ప్రజాదరణ పొందింది. మాధురీ దీక్షిత్ నృత్యాలు యువతరాన్ని ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ద్వందార్థాలతో కూడిన పాట ఇదనే విమర్శలు కూడా వచ్చాయి. ఇదిలావుండగా.. తాజా సీక్వెల్‌లో ఈ పాటను రీమిక్స్ చేయబోతున్నారట. ఇందులో తమన్నా నర్తించనుందని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే తమన్నా పలు చిత్రాల్లో ఐటెంసాంగ్స్ చేసిన విషయం తెలిసిందే. రెండేళ్లక్రితం 'స్త్రీ-2' చిత్రంలో తమన్నా చేసిన 'ఆజ్ కి రాత్' ప్రత్యేక గీతం విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో 'ఖల్ నాయక్ రిటర్న్స్'లో ఆమె పేరునే పరిశీలిస్తున్నారని బాలీవుడ్ టాక్.

## అభిమానులతో రెండో పెళ్లి తర్వాత తొలి పుట్టినరోజు..



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తన పుట్టినరోజును ఈసారి ఎంతో ప్రత్యేకంగా, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా రెండో వివాహం తర్వాత వచ్చిన తొలి పుట్టినరోజు కావడంతో ఈ వేడుకకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. చాలా కాలం తర్వాత సమంత తన అభిమానులతో నేరుగా కలుసుకోవడం విశేషం. ఫ్యాన్స్ సమక్షంలో కేక్ కట్ చేస్తూ, వారితో ముచ్చటిస్తూ గడిపిన క్షణాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమెను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా సమంత చిరునవ్వుతో అందరినీ పలకరిస్తూ, అభిమానులతో ఫోటోలు దిగుతూ ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. సమంత కెరీర్ పరంగా కూడా కీలక దశలో ఉన్నారు. వ్యక్తిగత జీవితంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ, ఆమె తన ప్రొఫెషనల్ ప్రయాణాన్ని బ్యాలెన్స్‌డ్‌గా కొనసాగిస్తున్నారు. అభిమానులతో ఇలాంటి వేడుక జరుపుకోవడం ఆమెకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని తెలుస్తోంది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతుండగా, అభిమానులు ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తిస్తున్నారు. "స్టే స్ట్రాంగ్", "హ్యాపీ బర్త్‌డే క్వీన్", "మరిన్ని విజయాలు సాధించాలి" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. సమంత ఈసారి తన పుట్టినరోజును మరింత భావోద్వేగంగా, అభిమానులతో కలిసి జరుపుకోవడం ఒక మధురమైన మైలురాయిగా నిలిచింది. త్వరలో సమంత మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తుంది. ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిర్మాతగా వ్యవహరించారు. సమంత మూవీ ప్రమోషన్స్‌లో చాలా యాక్టివ్‌గా పాల్గొంటూ ఆసక్తికర విషయాలు వెల్లడిస్తుంది.

## రిపోర్టర్ అడిగిన ప్రశ్నకి వేదికపై..
## కన్నీళ్లు పెట్టుకున్న పాయల్ రాజ్‌పుత్




'ఆర్‌ఎక్స్ 100' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ తాజాగా ఒక సినిమా వేడుకలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన వ్యక్తిగత జీవితంలోని విషాదాన్ని తలచుకుని వేదికపైనే కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ కలిచివేసింది. హేమంత్ ఇప్పలపల్లి దర్శకత్వంలో రూపొందిన 'ఫస్ట్ టైమ్ 01-01-01' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ చిత్రంలో పాయల్ చిన్ననాటి స్నేహితుడు సౌరభ్ ధింగ్రా హీరోగా నటిస్తున్నాడు. స్నేహితుడిని ప్రోత్సహించేందుకు ముఖ్య అతిథిగా హాజరైన పాయల్, సినిమా గురించి మాట్లాడుతూ విజువల్ ఎఫెక్ట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఈవెంట్ ముగింపు సమయంలో ఒక విలేకరి అడిగిన ప్రశ్న ఆమెను భావోద్వేగానికి గురిచేసింది. గతంలో ఆమె విపాసన ధ్యానం కోసం వెళ్లిన విషయాన్ని ప్రస్తావించగా, పాయల్ తన తండ్రి విమల్ కుమార్ రాజ్‌పుత్ను గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. మా నాన్నే నా జీవితానికి హీరో. నేను చేసిన ప్రతి సినిమాను ఆయనే మొదట చూసి తన అభిప్రాయం చెప్పేవారు. రీసెంట్‌గా వచ్చిన నా పంజాబీ సినిమా చూడాలని ఆయన ఎంతో ఆశపడ్డారు. కానీ ఇప్పుడు ఆయన మన మధ్య లేరు" అంటూ పాయల్ వెక్కి వెక్కి ఏడ్చేశారు. 'ఆర్‌ఎక్స్ 100' వంటి బోల్డ్ చిత్రంలో నటించినప్పటికీ తన నటనను తండ్రి మెచ్చుకున్నారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఈ క్రమంలో భావోద్వేగాన్ని ఆపుకోలేక వేదికపైనుంచి వెళ్లిపోవాల్సివచ్చింది. చిత్ర బృందం ఆమెను ఓదార్చేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆమె బాధ అందరినీ కదిలించింది. పాయల్ తండ్రి విమల్ కుమార్ రాజ్‌పుత్ గత ఏడాది జూలై 28న కన్నుమూశారు. అన్నవాహిక క్యాన్సర్‌తో పోరాడుతూ 67 ఏళ్ల వయసులో ఆయన తుదిశ్వాస విడిచారు. తండ్రి అనారోగ్య సమయంలో కుటుంబం ఎదుర్కొన్న కష్టాలు, మానసిక ఒత్తిడి గురించి పాయల్ గతంలో కూడా పంచుకున్నారు. ఆ బాధ నుంచి బయటపడేందుకు ఆమె విపాసన ధ్యానంను ఆశ్రయించారు. ఇది భారతదేశపు ప్రాచీన ధ్యాన విధానం కాగా, మనస్సును శాంతపరచడం, భావోద్వేగాలను నియంత్రించడం కోసం ఉపయోగపడుతుంది. ఈ ధ్యానం ద్వారా పాయల్ తన జీవితంలో జరిగిన విషాదాన్ని అంగీకరించి ముందుకు సాగేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

## అగ్రిమెంట్ చేసుకుని అవకాశాలు ఇవ్వట్లేదు..



వెబ్ సిరీసుల్లో అవకాశం ఇస్తానని మోసం చేశారని, ఇపుడు తన భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉందని, అందువల్ల తాను ఆత్మహత్య చేసుకుంటానని యువనటి అనుగ్రహ ఎస్. నంబియార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. 'అడిపోలి' ద్వారా వెండితెరకు పరిచయమైన అనుగ్రహ... ప్రస్తుతం 'రిసార్ట్' అనే వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. ఇందులో హీరోగా విజయ్ కుమార్ నటిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ లో నటించేందుకు యేడాది పాటు అనుగ్రహ ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ, ఇప్పుడు అవకాశం ఇవ్వకుండా మోసం చేస్తున్నారంటూ ఆమె విడుదల చేసిన వీడియోలో పేర్కొన్నారు. 'ఇపుడు నేను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యా. వెబ్‌సిరీస్ లో నటించేందుకు ఒక యేడాదికి అగ్రిమెంట్ కుదుర్చుకుని షూటింగ్‌కు పిలవడం లేదు. ఇతర చిత్రాల్లో నటించేందుకు కూడా అనుమతించడం లేదు. గత నాలుగు నెలలుగా ఇంటికే పరిమితమై ఉన్నా. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా. చిత్రనిర్మాణ సంస్థను సంప్రదించగా, హీరో విజయ్ కుమార్‌ను సంప్రదించాలని చెప్పారు. దీంతో నా స్నేహితుడు విజయ్ కుమార్‌ను సంప్రదించగా ఆయన సమాధానం ఇవ్వకపోగా, ఆయన భార్య పరుష పదజాలంతో బెదిరింపు ధోరణితో మాట్లాడారు. కుదుర్చుకున్న ఒప్పందం మేరకు నటించేందుకు అవకాశం ఇవ్వాలి. నేను కేరళ నుంచి ఇక్కడకు వచ్చాను. నాకు కలలు ఉంటాయి. ఛాన్స్ ఇవ్వకుంటే ఆత్మహత్యే నాకు శరణ్యం' అని పేర్కొన్నారు.

## 'మైసా' కోసం ప్రాణాలకు తెగించిన రష్మిక..



తాను పోషించే పాత్ర కోసం ఎంతటి సవాళ్లైనా స్వీకరించే కథానాయికల్లో రష్మిక మందన్న ముందుంటారు. మరోసారి ఆమె తన నటనపై ఉన్న అంకితభావాన్ని నిరూపిస్తూ వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం తెరకెక్కుతున్న 'మైసా' చిత్రంలో రష్మిక చేస్తున్న పాత్ర, అందుకు ఆమె పడుతున్న కష్టం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఇది సాధారణ గ్లామర్ పాత్ర కాకుండా, భావోద్వేగాలు, కోపం, ఆవేశం కలగలిపిన బలమైన పాత్రగా దర్శకుడు రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్రబృందం నమ్మకం వ్యక్తం చేస్తోంది. దర్శకుడు రవీంద్ర పుల్లె ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక చేసిన సాహసోపేత స్టంట్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. కేరళలోని ప్రసిద్ధ అతిరపల్లి జలపాతం వద్ద ఒక కీలక యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరించినట్లు తెలిపారు. ఆ సీన్‌లో భాగంగా రష్మిక ఎలాంటి డూప్ లేకుండా దాదాపు 80 అడుగుల ఎత్తు నుంచి జంప్ చేసినట్లు చెప్పారు. ఈ స్టంట్ సమయంలో ఆమె చేతులు, కాళ్లకు గాయాలు అయినప్పటికీ, ఎలాంటి విశ్రాంతి తీసుకోకుండా షూటింగ్ కొనసాగించారని వెల్లడించారు. ఆమె అంకితభావం చూసి యూనిట్ సభ్యులంతా ఆశ్చర్యానికి గురయ్యారని దర్శకుడు పేర్కొన్నారు. సాధారణంగా ఇలాంటి ప్రమాదకర సన్నివేశాలకు డూప్‌లను ఉపయోగిస్తుంటారు. కానీ రష్మిక మాత్రం స్వయంగా చేయడం ఆమె డెడికేషన్‌కు నిదర్శనమని అన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

## భైంసాలో చలివేంద్రం ప్రారంభం



నిర్మల్–భైంసా: ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):వేసవి వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం సేవా కార్యక్రమాల్లో అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఆకస్మితంగా తనిఖీ చేసిన అదనపు జిల్లా కలెక్టర్



మెదక్ జిల్లా ఏప్రిల్ 29: (తెలంగాణ వాణి ప్రతినిధి): పక్కాగా జనగణన జరగాలని , ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. బుధవారం రోజున నిజాంపేట మండల కేంద్రంలో జనగణన తీరును డోర్ టు డోర్ తిరిగి పరిశీలించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. జనగణను పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టాలని, జనగణనలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తూకం ప్రక్రియను పరిశీలించారు. సరిగా తూకం వేయాలని, సజావుగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంత సీనియర్ అయినా పట్టించుకోను**
**ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే**
**దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి**
**పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి**
**సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం**
**వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి**
**టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు**





అమరావతి, ఏప్రిల్29 : తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని, సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు. బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీలాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సమీకరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్ధాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు. నూతన కమిటీలను ఎన్నో వడపోతలు, వ్యూహాలతో ఏర్పాటు చేశామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా విధానంగా మార్చుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతు ఇచ్చామని చెప్పారు. చదువుకున్న వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు చంద్రబాబు.. రామ్మోహన్ నాయుడు, శబరి, రాజేష్ వంటి యువ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, ట్రైనింగ్ క్లాసులు నుంచి కార్యకర్తల సంక్షేమం వరకు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో లోకేష్ కృషి చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి రావడానికి లోకేష్ కృషే కారణమని పేర్కొన్నారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. అది పదవి కాదని,అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీ బలం పెరగాలని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్లకంటే మరింత ఎక్కువ ఓట్లు సాధించాలని పిలుపునిచ్చారు. గతంలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు తనకు గుర్తున్నాయని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కేంద్ర సహకారంతో గట్టెక్కిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని అన్నారు. నిలిచిపోయిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని, అప్పులను రీషెడ్యూల్ చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, ప్రజలకు వాట్సాప్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ సహా పలు ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖపట్నాన్ని టెక్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ప్రత్యర్థి పార్టీపై కూడా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోఉన్నప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిధులు వస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు కలిగించడంలో ప్రత్యర్థి పార్టీ ముందుంటుందని విమర్శించారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కుట్రలకు ఇక కాలం చెల్లిందని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాలని అన్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని.. అభివృద్ధి అంటే గిట్టదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని.. అయినప్పటికీ ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఇక కాలం చెల్లిందన్నారు. 'ఓసీడీ అనేది ఓ వ్యాధి.. గొడ్డలి పార్టీకి ఇప్పుడు సీసీడీ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే.. దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు కూడా ఇచ్చామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. ఫేక్ ప్రచారంతో మనకే అనుమానం వచ్చేలా చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుందని అంటూ సీఎం చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత




హనుమకొండ ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి టౌన్):పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 5731 ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించి కార్పొరేటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సత్తా చాటారు. ఆరు పాఠశాలల్లో ఒక్కరు కూడా ఉత్తీర్ణత సాధించలేదు ఈ ఆరు పాఠశాలలు కూడా ప్రైవేట్ స్కూల్స్ కావడం అనేది గమనార్హం . దీన్నిబట్టి ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ కన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగు అని 100% నిరూపించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ములుగు జిల్లా 99. 30% రాష్ట్రంలోనే టాప్ లో నిలువగా హైదరాబాద్ జిల్లా 89.23% అట్టడుగు స్థానంలో ఉన్నది. హనుమకొండ జిల్లా ప్రభుత్వ మర్కాజి హైస్కూల్లో 154 మంది పరీక్ష వ్రాయగా 151 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. హనుమకొండ జిల్లా మర్కాజి హై స్కూల్ జిల్లాలోనే ఫస్ట్ ర్యాంకు సాధించి స్కూలు పేరును గత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసిపోయి బోధన క్రమశిక్షణ తో జిల్లాకే పేరు తెచ్చి పెట్టారు. ఈ ఫలితాలతోనైనా జిల్లా నడిబొడ్డున ఉన్నప్పటికీ అత్యధిక విద్యార్థులు ఈ స్కూల్లోనే ఉన్నప్పటికీ వసతులలేమి చాలా తీవ్రంగా ఉంటున్నది పలుమార్లు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉన్నది జిల్లాకే టాపర్గా వచ్చిన ఈ స్కూలుకు ఈ 2026 ,27 సంవత్సరంలోనైనా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రానికే వన్నె తెచ్చే విధంగా విద్యార్థులు ర్యాంకులు తెచ్చుకుంటామని చెప్పారు. మర్కాజి హై స్కూల్ టాపర్ గా కె సిరి చందన 579 మార్కులు సాధించగా పి శివాని 532 శ్రద్ధ 528 మార్కులు సాధించినారు. 14 మందికి 500 కు పైగా మార్పులు వచ్చాయి. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి.వి.రామారావు అందరి సహకారంతో జిల్లాలోనే టాపర్గా రాగలిగామని రాబోయే రోజులలో కూడా అందరీ సహకారంతో ముందుకు పోతామని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. వరంగల్ జిల్లా క్రిష్ణ కాలనీ హైస్కూల్లో 105 మంది పరీక్ష రాయగా 99 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు 500కు పైగా మార్కులు 25 మంది విద్యార్థులు సాధించినారు .589 మార్కులు సాధించి వరంగల్ జిల్లా టాపర్ గా నిలిచింది. 94.28 పర్సెంటేజ్ ఫలితాలు సాధించినారు. మట్టెవాడ హైస్కూల్లో 84. 6% ఉత్తీర్ణత సాధించారు. 26 మంది పరీక్షరాయగా 22 మంది ఉత్తీర్ణులైనారు . జి నాగ వైష్ణవి 517 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలిచింది. సోమిడి ప్రభుత్వ పాఠశాలలో 19 మంది పరీక్ష వ్రాయగా 18 మంది ఉత్తీర్ణులైనారు. శాయంపేట ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 46 మంది పరీక్ష వ్రాయగా 42 మంది ఉత్తీర్ణులైనారు. తెలుగు హిందీ సైన్స్ సోషల్ లో 100% మార్కులు సాధించారు. 544,507,505 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారు. గిర్మాజిపేట హైస్కూల్లో 25 మంది విద్యార్థులలో 450 నుండి 500 మార్కులు రాగా, పదిమంది విద్యార్థులకు 400 నుండి 450 మార్కులు సాధించారు. వడ్డేపల్లి హైస్కూల్లో 30 మంది పరీక్ష వ్రాయగా 29 మంది ఉత్తీర్ణులైనారు. స్కూల్ టాపర్ గా 575 ,559,535 మార్కులతో ముగ్గురు విద్యార్థులు సాధించారు. పెట్రోల్ పంప్ హైస్కూల్లో 27 మంది పరీక్ష వ్రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు .తెలుగు, హిందీలలో 100% మార్కులు రాగా మాథ్స్ ,సైన్స్ లో 96 శాతం,ఇంగ్లీషులో 92 శాతం, సోషల్ లో 100% మార్కులు 24 మంది విద్యార్థులు సాధించినారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**నిర్వాహకులు త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల: ఏప్రిల్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):జగిత్యాల రూరల్ మండలం లోని చల్ గల్, తాటిపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా,వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని ,తూకం విధానాన్ని ,17 శాతం తేమ శాతం నిర్వహణను, కేంద్రల వద్ద వసతులను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, త్రాగునీరు, షేడ్ నెట్ ల ఏర్పాటు, ధాన్యం కొనుగోళ్ళు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే వాతావరణం మార్పుల దృష్ట్యా టార్ఫలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,డిఆర్డీఓ రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ కార్యక్రమం

**పాతకొత్తల కలయికతో పలువురికి పదవులు**
**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లోకేశ్**




అమరావతి, ఏప్రిల్29 : తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ అధినాయకత్వం పాత, కొత్త నాయకుల కలయికతో కమిటీలను ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. టీడీపీ చరిత్రలో తొలిసారిగామండల, క్లస్టర్ స్థాయి నేతలకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు కల్పించడం విశేషంగా మారింది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేస్తూ, కష్టపడి పని చేసిన నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యం ఇచ్చారు. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో కూడా కొత్త ఉత్సాహం కనిపించేలా టీడీపీ హైకమాండ్ కమిటీలను నియమించింది. సీనియర్ నాయకుల అనుభవాన్ని, జూనియర్ నాయకుల దూకుడును సమపాళ్లలో కలిపి కమిటీలను రూపొందించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మంగళగిరి క్లస్టర్ ఇన్చార్జ్ గుత్తికొండ ధనుంజయ్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి కూడా హైలెట్‌గా నిలిచారు. గతంలో సోషల్ మీడియాలో చురుకుగా పని చేసిన పలువురికి కూడా కొత్త కమిటీల్లో అవకాశం ఇవ్వడం గమనార్హం. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్న కాలంలోలాగే, ఈసారి కూడా సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక బాధ్యతల్లో కొనసాగు తున్నారు. ఈ కొత్త కార్యవర్గంతో టీడీపీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## ఎస్సీ సర్టిఫికెట్ల జారీ, ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలి



జగిత్యాల (తెలంగాణ వాణి ప్రతినిధి) ఎస్సీ సర్టిఫికెట్ల జారీ,ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలని కోరుతూ బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ కు బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లాలో ఎస్సీ సర్టిఫికెట్ల జారీ, ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చాప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ ఒరగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ సర్టిఫికెట్ల జారీ, ధృవీకరణ ప్రక్రియపై తక్షణ పునఃసమీక్ష చేయాలని, 1950 షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ ప్రకారం హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందని వ్యక్తులు ఎస్సీ హోదాకు అర్హులు కారని స్పష్టం చేసిందన్నారు.క్రిస్టియన్ లేదా ఇస్లాం మతాలకు మారిన వెంటనే ఎస్సీ హోదా పూర్తిగా కోల్పోతారని కోర్టు తెలిపిందని అన్నారు.కేవలం ఎస్సీ సర్టిఫికేట్ ఉన్నంత మాత్రాన ప్రయోజనాలు పొందలేరని, వాస్తవంగా ఇతర మతాన్ని ఆచరిస్తే ఆ హక్కులు వర్తించవని కోర్టు పేర్కొందని, ఒకేసారి ఇతర మతాన్ని ఆచరిస్తూ ఎస్సీ హక్కులు క్లెయిమ్ చేయలేరని స్పష్టం చేసిందని చంద్రశేఖర్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో నిజమైన ఎస్సీ హిందూ సమాజం హక్కులు దెబ్బతింటున్నాయని. ఇతర మతాలకు మారిన వ్యక్తులు ఎస్సీ సర్టిఫికెట్లు కొనసాగించడం వల్ల ఎస్సీలు నష్టపోతున్నారని అన్నారు. విద్యా సంస్థల్లో రిజర్వేషన్ సీట్లు ఆక్రమించడం జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్యాయంగా అవకాశాలు పొందడం జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవలని కోరారు. అధిక మార్పిడి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక సర్వేలు నిర్వహించాలని, అభ్యర్థుల మతాచరణపై పరిశీలన చేయలని, ఇతర మత సంస్థల్లో కీలక పాత్రలు ఉన్నవారిని గుర్తించాలని, స్థానికుల ద్వారా ధృవీకరణ విధానం అమలు చేయాలని, ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని, చట్టపరమైన ప్రక్రియ అనంతరం అర్హత లేని వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విధంగా ఎస్సీ హోదా కేవలం జననంతో కాకుండా మతంతో అనుసంధానమై ఉందని, నిజమైన అర్హులకు మాత్రమే ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా రెవెన్యూ శాఖ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా పరిపాలన తక్షణ చర్యలు తీసుకొని నిజమైన హక్కుదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జులుర్తి దివాకర్, కుమ్మరి తిరుపతి, మరిపెల్లి సత్యం, గంగుల కొమురెల్లి, ఇటిక్యాల రాము, ఎనుగందుల శ్రీనివాస్, భన్న సంజీవ్, తడగొడ అంజన్న , సిరికొండ గంగారెడ్డి, శేఖర్, సంగెం కళ్యాణ్, కమెరా ప్రభాకర్, అవునూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com